# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 271 పేజీలు - 6 గురువారం 22 ఆగస్టు 2024



## విలేకరులు కావలెను

తొలి అక్షరం తెలుగు దిన పత్రిక

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.





## గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు 21:** తెలంగాణలో పంచాయతీ ఎన్నికలపై ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. ఓటరు జాబితా తయారీకి రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. సెప్టెంబర్ 6న వార్డుల వారీగా ముసాయిదా ఓటరు జాబితా ప్రచురిస్తారు. జాబితాపై సెప్టెంబర్ 7 నుంచి 13 వరకు అభ్యంతరాల స్వీకరణ ఉంటుంది. 9,10 తేదీల్లో రాజకీయ పార్టీల నుంచి సూచనలు సలహాలు స్వీకరిస్తారు. సెప్టెంబర్ 21న వార్డుల వారీగా తుది జాబితా ప్రచురిస్తారు. ఈ మేరకు ఓటరు జాబితా తయారీపై ఈనెల 29న కలెక్టర్లతో ఎస్ఈసీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించ నున్నారు.




# పారదర్శకంగా..వేగంగా భూసేకరణ

● ఏరోజుకారోజు...వివరాలు అందించాలి ● దక్షిణ ప్రాంతంలో భూసేకరణకు దిగాలి ● ఫ్యూచర్ సిటీకి రేడియల్ రోడ్లు తదితర పనులపై ఆరా ● ట్రిపుల్ ఆర్‌పై సమిక్షలో సిఎం రేవంత్ సూచనలు

**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు 21:** రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ప్రగతిపై కలెక్టర్లు ఏం చేస్తున్నారు. పనుల పురోగతి ఏమిటనే దానిపై రోజువారీ సమీక్ష చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశించారు. భూ సేకరణ, ఇతర విషయాలపై ఎప్పటికప్పుడు అప్‌డేట్ సమాచారం తనకు అందజేయాలన్నారు. ఆర్ఆర్ఆర్ ప్రగతిపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంలో భూ సేకరణ, పనులకు సంబంధించిన వివరాలను అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు. భూ సేకరణ వేగం పెరగాలని, ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంలోని కలెక్టర్లు ఈ రహదారి విషయంలో రోజు వారీగా ఏం చేశారు. ఏం పురోగతి సాధించారు, దక్షిణ భాగంలో భూ సేకరణ ప్రక్రియ ప్రారంభం, ఇతర అంశాలపై ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రతి రోజు సాయంత్రానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరాలు అందజేయాలన్నారు.భూ సేకరణలోనూ పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. సీఎస్‌తో పాటు మౌలిక వసతులు, ప్రాజెక్టుల సలహాదారు శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి ఓఎస్డీ షానవాజ్ ఖాసీం, ఆయా జిల్లాల కలెక్టర్లు, ఆర్ అండ్ బీ ఉన్నతాధికారులతో వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేసి ఎప్పటికప్పుడు పనుల పురోగతిని అందులో అప్‌డేట్ చేయాలని సూచించారు. ఒక సమీక్ష సమావేశానికి మరో సమీక్ష సమావేశానికి మధ్య కాలంలో పురోగతి తప్పనిసరిగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం సంగారెడ్డి-ఆమన్‌గల్-షాద్ నగర్-చౌటుప్పల్ (189.20 కి.మీ.)

వివరాలు 2లో




## బిజెపి సభ్యత్వ నమోదు ప్రారంభం

లాంఛనంగా ప్రారంభించిన కిషన్ రెడ్డి

హామీలకు సిఎం రేవంత్ తూట్లు పొడిచారని విమర్శ

**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు 21:** బీజేపీ సభ్యత్వ నమోదు ఉత్సవ్ కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా ప్రారంభం అయ్యింది. ఇందులో భాగంగానే సికింద్రాబాద్ క్లాసిక్ గా÷-డర్గ÷న్స్ లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీమతి విజయ రహత్కర్ హాజరవగా.. అభయ్ పాటిల్, చంద్రశేఖర్

వివరాలు 2లో




## రేవంత్ చిల్లర భాషతో అటెన్షన్ డైవర్ట్

మేం రైతుల పక్షాన రణం చేస్తామన్న కెటిఆర్

**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు 21:**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిల్లర భాషపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. సీఎం ఏదో ఒక చిల్లర భాష మాట్లాడి అటెన్షన్ డైవర్ట్ చేయడానికి చూస్తారని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డికి ఒక టాక్టిక్ అలవాటైంది. అది అటెన్షన్, డైవర్షన్ టాక్టిక్. ఏదో చిల్లర భాష, బజారు భాష మాట్లాడాలి. దాని వైపు దృష్టి మరల్చాలి. దరిద్రం ఏందంటే

వివరాలు 2లో

## ఫామ్ హౌజ్ కూల్చొద్దంటూ హైకోర్టులో కేటీఆర్ పిటిషన్....

**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు 21:** అక్రమ నిర్మాణాలపై కాంగ్రెస్ సర్కార్ ఫోకస్ పెట్టిన సంగతి తెలిసిందే. ప్రభుత్వ స్థలాల్లో అక్రమంగా కట్టిన కట్టడాలను కూల్చేస్తు వస్తుంది. ఈ క్రమంలో కేటీఆర్ ఫామ్ హౌస్ కూడా కూల్చేస్తారనే వార్తలు ఉపంచుకున్నాయి. రంగారెడ్డి జిల్లాలో 111 జీవోను ఉల్లంఘించి నిర్మాణాలు చేపట్టిన జన్వాడ ఫామ్ హౌస్ ను సైతం కూల్చేస్తారనే ప్రచారం జోరుగా సాగుతోంది. కాగా ఫామ్ హౌస్ పై అందిన ఫిర్యాదులపై ఆయా ఫామ్ హౌస్ నిర్మాణాల కోసం ఏఏ శాఖల నుంచి అనుమతులు ఇచ్చారనే కోణంలో హైడ్రా అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. అప్పట్లో అధికారులు ఇచ్చిన అనుమతుల మేరకే నిర్మాణాలు జరిగాయా? లేకపోతే జీవో 111 ను ఉల్లంఘించారా? అనే కోణంలో హైడ్రా అధికారులు హెచ్ఎండీఏ, పీసీబీ, ఇరిగేషన్ శాఖల నుంచి నివేదిక కోరినట్లు సమాచారం.కేటీఆర్ జన్వాడ ఫామ్ హౌజ్ రగడ హైకోర్టుకు చేరుకుంది. జన్వాడ ఫామ్ హౌజ్ కూల్చొద్దంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలు అయింది. రియల్టర్ ప్రదీప్ రెడ్డి ?హైకోర్టును ఆశ్రయించారు. ఇప్పటికే FTL పరిధిలో ఉన్న కట్టడాలపై హైడ్రా కొరడా ఝులిపించింది. జన్వాడ ఫామ్ హౌజ్ FTL పరిధిలో ఉండటం.. కూల్చివేసే అవకాశం ఉండటంతో ముందస్తుగా ప్రదీప్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు.



# రుణమాఫీ పథకం అమలు కాని రైతు సమస్యల పరిష్కారంపై వ్యవసాయ అధికారులతో ప్రత్యేక చర్యలు

● రుణమాఫీపై రైతులకు ఇబ్బందులు లేకుండా అధికారులు వ్యవహరించాలి ● రుణమాఫీపై వ్యవసాయ శాఖ అధికారులకు పోన్ సంభాషణలో మంత్రి తుమ్మల దిశా నిర్దేశం ● కేంద్ర ,రాష్ట్ర వ్యవసాయ అనుబంధ పథకాల పై రైతు వేదికల ద్వారా అవగాహన కల్పించాలి: మంత్రి పొన్నం ప్రభాకర్



**తొలి అక్షరం/హుస్నాబాద్, ఆగస్టు 21:** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలో రైతులకు రుణమాఫీ పథకం అమలు కానీ సమస్య పరిష్కారానికి అధికారులు పిర్యాదులు తీసుకోవాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. హుస్నాబాద్ క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ వ్యవసాయ అధికారులు ఏవో, ఏఈవో , హార్టికల్చరల్ ఆఫీసర్ల తో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.తమ ప్రభుత్వం ఇప్పటికే మూడు దశల్లో లక్ష ,లక్షా 50 వేలు,2 లక్షల వరకు రైతు రుణమాఫీ పూర్తి చేశామని తెలిపారు. ఒక హుస్నాబాద్ నియోజకవర్గంలోనే 34,886 మంది రైతులకు రూ 269.6 కోట్ల రూపాయలు విడుదలయ్యాయన్నారు. రుణమాఫీ పై రైతుల ఆందోళనలు నివృత్తి చేయాలని ,వారి సమస్యల పరిష్కారానికి అవగాహన కల్పించాలనీ సూచించారు. రుణమాఫీ పూర్తి అయిన రైతులు లబ్దిదారులతో సానుకూల దృక్పథం వచ్చేలా సమావేశాలు ఏర్పాటు చేయాలని గతంలో దేశంలో ఎక్కడ లేని విధంగా ఇంత పెద్ద ఎత్తున రైతు రుణమాఫీ చేసిందనే విషయాన్ని ప్రజల్లో తెలియజేయాలని సూచించారు. రైతులు ఎలాంటి పిర్యాదులు తెచ్చిన వ్యవసాయ అధికారులు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు రుణమాఫీ విషయంలో బ్యాంక్ అధికారులతో ఇబ్బందులు తలెత్తితే అధికారులు సమన్వయం చేసుకొని రైతులకు సహాయకంగా ఉండాలని ఆదేశించారు. వ్యవసాయ అనుబంధ రంగాల పథకాల పై ప్రతి రైతు వేదిక ఆధారంగా వ్యవసాయ , ఉద్యాన వన , సేరికల్చర్ అధికారులు సమన్వయం చేసుకొని రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. గౌరవెల్లి ప్రాజెక్ట్ కు సంబంధించి ఇప్పటికే ప్రభుత్వం ఇచ్చిన 209 జీవో ను ప్రజల్లోకి తీసుకెళ్లాలనీ కాలువల నిర్మాణం పూర్తి కావడానికి 431.50 కోట్లు విడుదల చేసిందనే అంశాన్ని గ్రామాల్లో రైతుల దృష్టికి తీసుకుపోవాలని తెలిపారు. వచ్చే సీజన్ లోపు గౌరవెల్లి ప్రాజెక్ట్ కాలువల ద్వారా నీళ్ళు అందిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశాభావం వ్యక్తం చేశారు.రుణమాఫీ కానీ రైతులు ముఖ్యమంగా 2018 డిసెంబర్ 12 కంటే ముందు తీసుకున్న వారు ,2023 డిసెంబర్ 9 తరువాత తీసుకున్న వారికి వర్తించదన్నారు. దీనిని గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. 2 లక్షల పైన రుణం ఉన్న వారే అధికంగా ఉన్నారని వారి విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై త్వరలోనే నియమ నిబంధనలు రానున్నాయన్నారు. ప్రతి మహిళా మహిళా సంఘాల్లో భాగస్వామ్యం ఉండాలని కోరారు.త్వరలోనే వారితో సమావేశాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి గ్రామంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. మాది వ్యవసాయ కుటుంబం అని రైతులకు ఏ ఇబ్బందులూ ఉన్న తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు ఆదేశించారు. రేషన్ కార్డులు లేకుండా రుణమాఫీ కానీ వారి సమస్యలు అధికంగా వస్తున్నాయని అధికారులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు.సమావేశంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యవసాయ అధికారులతో పోన్ సంభాషణ లో మాట్లాడారు. రుణమాఫీ కి సంబంధించి వస్తున్న సమస్యల పై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. రైతు రుణమాఫీ విషయంలో ఏదైనా సమస్య వస్తె ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. సమావేశం అనంతరం వ్యవసాయ అధికారులను మంత్రి పొన్నం ప్రభాకర్ సత్కరించారు.సమావేశంలో సింగిల్ విండో చైర్మన్ బోలిషెట్టి శివయ్య , ఏవోలు, ఏఈవోలు ,హార్టికల్చర్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## కన్నయ్యనాయుడుని సన్మానించిన చంద్రబాబు




## రేవంత్ పాప పరిహారం కోసం ప్రార్థిస్తా



## బిజెపి సభ్యత్వ నమోదు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

తివారీ, ఎంపీలు లక్ష్మణ్, ఈటల రాజేందర్, ఎమ్మెల్యేలు, ఇతర నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఒక్క గ్రామంలో కూడా పూర్తి రుణమాఫీ కాలేదని కిషన్ రెడ్డి ÷ర్ అయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిపై సైతం కిషన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. కేసీఆర్ పద్ధతిలోనే ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి పాలన సాగిస్తున్నారని విమర్శించారు. ఎన్నికల హామీలకు సీఎం రేవంత్ రెడ్డి తూట్లు పొడుస్తున్నారన్నారు. రైతు రుణమాఫీని రేవంత్ రెడ్డి గందరగోళంగా మార్చారని కిషన్ రెడ్డి ÷ర్ అయ్యారు. దేవుళ్ళపై ఒట్లు వేసిన సీరేవంత్ రెడ్డి మాట తప్పారని విమర్శించారు. రాష్ట్రంలో 50 శాతం రుణమాఫీ కూడా పూర్తి కాలేదని కిషన్ రెడ్డి తెలిపారు. రుణమాఫీపై పూర్తి వివరాలను ప్రజలు ముందు ప్రభుత్వం ఉంచాలన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై ప్రజా ఉద్యమాలకు సిద్ధం అవుతున్నామన్నారు. బీజేపీ.. వ్యక్తులు, కుటుంబాల కోసం నడిచే పార్టీ కాదని.. పండుగ వాతావరణంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొనాలని కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణలో అధికారంలోకి రావటమే బీజేపీ లక్ష్యమన్నారు. బీజేపీ అధికారికంలోకి రావాలని ప్రజలే కోరుకుంటున్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల విజయమే లక్ష్యంగా ముందుకు వెళ్తామని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. సెప్టెంబర్ 17ను తెలంగాణ ముక్తి దివస్ ను ఘనంగా నిర్వహిస్తామని కిషన్ రెడ్డి వెల్లడించారు. పార్లమెంట్ ఎన్నికల ఫలితాల స్ఫూర్తితో సభ్యత నమోదులో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కుటుంబాల కోసం అవినీతికి పాల్పడుతున్న పార్టీలను తరిమికొడతామన్నారు. చైనా కమ్యూనిస్టు పార్టీని మించిన ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ బీజేపీ అని కిషన్ రెడ్డి తెలిపారు. పార్టీ సభ్యత్వ నమోదును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు.

## రేవంత్ చిల్లర భాషతో అటెన్షన్ డైవర్ట్

(మొదటి పేజీ తరువాయి)

ఆయనే మాట్లాడే బూతు మాటలు, కేసీఆర్‌ను తిట్టినవి చూపించి పైశాచిక ఆనందం పొందే కొన్ని మీడియా సంస్థలు ఉన్నాయి.. అదో రోగం ఉంది కొన్ని మీడియా సంస్థలకు. ఎందుకంటే వాళ్లకి తెలంగాణ ఇష్టం లేదు.. అస్థిత్వం ఇష్టం లేదు అని కేటీఆర్ తెలిపారు.ఇక కేసీఆర్‌ను తిడితే సంకలు గుద్దుకుంటూ, బాగా తిట్టిండు అని సంబురపడే కొందరు సన్నాసు లకు చెబుతున్నాను.. మేం అటెన్షన్ డైవర్ట్ కాము. మేం బరాబర్ రైతులతోనే ఉంటాం. కానీ ఇష్యూస్ డైవర్ట్ చేయడానికి రేవంత్ రెడ్డి ఎంత చిల్లరగా మాట్లాడిన, ఎంత బజారు భాష మాట్లాడిన, తన వికృత స్వరూపాన్ని ఎంత బయట పెట్టుకున్నా.. మేం రైతు ల కోసమేరణంచేస్తాంరైతులతోనేఉంటాంఅని కేటీఆర్ తేల్చిచెప్పారు

## తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పని చేయడానికి సిద్ధం బచ్పన్ మన బచావో ఆందోళన్...



**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు 21:** మంత్రి సీతక్క తో భేటీ అయిన పిల్లల హక్కుల కోసం నోబెల్ గ్రహీత కైలాష్ సత్యార్థి నేతృత్వంలో పనిచేస్తున్న బచ్‌పన్ బచావో ఆందోళన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు శ్రీమతి సంపూర్ణ బెహరా, ధనంజయ్ తింగాల్, ప్రతినిధులు వి ఎస్ శుక్లా, చందన, వెంకటేశ్వర్లుబాల కార్మికులు, బాల్య వివాహాలకి వ్యతిరేకంగా పని చేస్తున్న బచ్‌పన్ బచావో ఆందోళన్‌తమ కార్యక్రమాల వివరాలను మంత్రిగా వివరించిన ప్రతినిధులుబాలల హక్కుల కోసం తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న చర్యలను అభినందించిన ప్రతినిధులుకైలాష్ సత్యార్థి రాసిన పుస్తకాన్ని మంత్రి సీతక్కరించిన ప్రతినిధులుతెలంగాణ ప్రభుత్వం తో కలిసి పనిచేయడానికి ఆసక్తి కనబరిచిన బచ్‌పన్ బచావో ఆందోళన్.

## యువ నాయకులు విజయ్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ జక్కుల

**తొలి అక్షరం/హనుమకొండ, ఆగస్టు 21 :** కాజీపేట 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ కార్యాలయంలో 62వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పెద్దపెల్లి విజయ్ జన్మదిన సందర్భంగా, కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ కేక్ కట్ చేయించి, శాలువాతో సన్మానించి విజయ్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.శివరం, మురళి, చోటు, బొంద్యాల్, రమేష్, బబ్లు, పాల్గొన్నారు.



## పారదర్శకంగా..వేగంగా భూసేకరణ

(మొదటి పేజీ తరువాయి)

మార్గానికి సంబంధించి భూ సేకరణ ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఉత్తర భాగంలో ఇప్పటికే భూ సేకరణ చాలా వరకు పూర్తయినందున, దక్షిణ భాగంలోనూ ప్రారంభించాలన్నారు. ఈ రోడ్డు విషయంలో ఏవైనా సాంకేతిక, ఇతర సమస్యలుంటే కేంద్ర ప్రభుత్వంతో చర్చించాలని, అదే సమయంలో పనుల విషయంలో ముందుకు సాగాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆర్ఆర్ఆర్ మొత్తం మ్యాప్‌ను గూగుల్ మ్యాప్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. దక్షిణ భాగం ప్రతిపాదిత అలైన్‌మెంట్‌లో కొన్ని మార్పుచేర్పులను ముఖ్యమంత్రి సూచించారు. భవిష్యత్ అవసరాలే ప్రాతిపదికగా అలైన్‌మెంట్ ఉండాలని, ఈ విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి అన్నారు. తాను సూచించిన మార్పులకు సంబంధించి క్షేత్ర స్థాయిలో పర్యటించి సమగ్ర నివేదికను త్వరగా అందజేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.ఫ్యూచర్ సిటీకి సంబంధించి రేడియల్ రోడ్ల నిర్మాణంపైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు. రహదారుల నిర్మాణానికి ముందే ఎక్కడెక్కడ అవి ప్రధాన రోడ్లకు అనుసంధానం కావాలి. సిగ్నల్, ఇతర సమస్యలు లేకుండా సాఫీగా ప్రయాణం సాగేందుకు వీలుగా నిర్మాణాలు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రేడియల్ రోడ్లు, ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ ల అనుసంధానానికి అనువుగా ఉండాలని, ఫ్యూచర్ సిటీలో ఏర్పాటు కానున్న వివిధ రకాల పరిశ్రమలు, సంస్థలకు ఉపయోగకరంగా ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు.రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి వి.శేషాద్రి, ముఖ్యమంత్రి ఓఎస్డీ షానవాజ్ ఖాసీం, ఆర్ అండ్ బీ ప్రత్యేక కార్యదర్శి దాసరి హరిచందన పాల్గొన్నారు.

# రేవంత్ పాప పరిహారం కోసం ప్రార్థిస్తా

**- రుణమాఫీ పేరుతో దేవుళ్లపై ఒట్టేసుకున్న సిఎం - యాదాద్రిలో ప్రత్యేక పూజలు చేయిస్తానన్న హరీష్ రావు**



**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు 21:** సీఎం రేవంత్ రెడ్డి చేసిన పాపం ప్రజలకు శాపం కాకుండా చూసి రక్షించాలని యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహాస్వామిని ప్రార్థిస్తామని మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి పాప పరిహారం కోసం, తెలంగాణ ప్రజల శ్రేయస్సు కోసం గురువారం యాదాద్రి దేవాలయం దర్శించుకొని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర నాయకులతో కలిసి పూజలు చేయబోతు న్నామని ఆయన చెప్పారు. ఈ పాపాత్ముడైన ముఖ్యమంత్రిని క్షమించు, తెలంగాణ ప్రజలపై దయ ఉంచు అని యాదగిరి నరసింహాస్వామిని వేడుకుంటామమని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఆగస్టు15 లోగా రైతులందరికి రుణమాఫీ చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి యాదాద్రి లక్ష్మీ నర్సింహాస్వామి మీద ఒట్టు పెట్టి మాట తప్పారు. రూ. 49 వేల కోట్ల వ్యవసాయ రుణాలు ఉన్నాయని డిసెంబర్ నెలలో చెప్పారు. కడుపు కట్టుకుంటే చాలు ఒక్క ఏడాదిలో రూ. 40 వేల కోట్ల రుణమాఫీ చేస్తానని జనవరిలో అన్నారు. కేబినెట్‌లో నిర్ణయించిన రూ. 31 వేల కోట్లు రుణమాఫీ చేస్తామని దేవుళ్ల మీద ఒట్లు పెట్టారు. మొన్నటి బడ్జెట్ కేటాయింపుల్లో రూ. 26 వేల కోట్లకు కుదించారు అని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఆగస్టు15 నాడు రుణమాఫీ పూర్తయిందని చెప్పి రూ. 17 వేల కోట్లన్నారు. రుణమాఫీ చేశామని ముఖ్యమంత్రి చెబుతుంటే మరోవైపు మంత్రులు కాలేదు అంటున్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రుణమాఫీ పూర్తిగా జరగలేదని, మిగిలిన రూ. 12 వేల కోట్లు కూడా విడుదల చేస్తామని ప్రకటించారు. మరో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి 17 లక్షల మందికి ఇంకా రుణమాఫీ కాలేదని అంటున్నారు. ఇందులో ఎవరి మాట నిజమో తెలియక, రుణమాఫీ కాక రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వ్యవసాయ కార్యాలయాలు, బ్యాంకులు, కలెక్టరేట్ల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నారు. కోతల ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు, దేవుళ్ల మీద ఒట్లు వేసి మాట తప్పిన సీఎం రేవంత్ రెడ్డిని నిలదీసేందుకు రేపు ఆలేరులో నిర్వహించే ధర్నాలో పాల్గొంటాను. రైతలందరి తరుపునా ఈ ప్రభుత్వాన్ని నిగ్గదీసి అడుగుతామని హరీశ్‌రావు తేల్చిచెప్పారు.

# జన్వాడ ఫామ్‌హౌజ్ నీది కాకుంటే యాగీ ఎందుకు చేశావ్

**- పేదల ఇళ్లను కాదు..దొరబాబుల ఇళ్లను హైడ్రా కూల్చాలి - పార్టీలోకి ఎవరు వచ్చినా చేర్చుకుంటామన్న బండి**



**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు 21:** జన్వాడ ఫామ్ హౌస్ కేటీఆర్‌ది కాకుంటే గతంలో రేవంత్ రెడ్డిపై ఎందుకు కేసు నమోదు చేశారో చెప్పాలని కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఆ సమయంలో ఫామ్ హౌస్ సొంతం.. ఇప్పుడు లీజు తీసుకున్నారా అని కెటిఆర్‌ను నిలదీశారు. అక్రమంగా నిర్మించిన ఫామ్ హౌస్‌ల కూల్చివేతను సమర్థించారు. గజాల్లో కట్టిన ఇళ్లను హైడ్రా అధికారులు కూల్చివేస్తున్నారని తెలిపారు. భారీ భవన యజమానులపై చర్యలు తీసుకోవాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన హైడ్రా కలెక్షన్ల కోసమేనని బండి సంజయ్ ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై బండి సంజయ్ విమర్శలు చేశారు. ఆయన ఒక్కడే అమాయకుడు అనేలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మహారాష్ట్ర, హర్యానా ఎన్నికల కోసం డబ్బులు పంపాలని సీఎం రేవంత్ రెడ్డికి హైకమాండ్ టా÷‒గ్గ÷ట్ విధించిందని సంచలన ఆరోపణలు చేశారు. ఆ క్రమంలో హైడ్రా ఆవిర్భవించిందని గుర్తుచేశారు. భారతీయ జనతా పార్టీలో చేరికలకు సంబంధించి కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ సిద్ధాంతాలు నచ్చి, ఎవరొచ్చినా సరే స్వాగతిస్తామని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి హరీశ్ రావు, మిగతా నేతలు ఎవరొచ్చినా సరేనని అన్నారు. హరీశ్ రావు పార్టీ మార్పు గురించి గత కొంతకాలంగా చర్చ జరుగుతోంది. సీఎం రేవంత్ రెడ్డి పేరును బండి సంజయ్ ప్రస్తావించడం ప్రాధాన్యం సంతరించుకుంది. రాజ్యసభ ఎన్నికల్లో పోటీకి బీఆర్ఎస్ పార్టీ ఎందుకు దూరంగా ఉందని బండి సంజయ్ ప్రశ్నించారు. ఇది కాంగ్రెస్ పార్టీకి లాభం చేసేందుకు కాదా అని అడిగారు. లిక్కర్ కేసులో అరెస్టైన కవిత బెయిల్ కోసం అభిషేక్ మను సింఘ్వీ తీవ్రంగా కృషి చేశారని.. అందుకోసం ఆయనను రాజ్యసభకు కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి పంపిస్తున్నాయని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ.. కేసీఆర్ చెప్పినట్టే నడుస్తోందని బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. మరికొన్ని రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్‌లో విలీనం అవడం ఖాయం అని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ లోపాయికారి ఒప్పందం ఉందని, అందుకోసమే విగ్రహాల గొడవ తెరపైకి తీసుకొచ్చారని కేంద్రమంత్రి బండి సంజయ్ గుర్తుచేశారు. ఆరు గ్యారంటీల అమలు గురించి ఎక్కడ ప్రశ్నిస్తామోనని ముందుగా విగ్రహాల అంశాన్ని తీసుకొచ్చారని మండిపడ్డారు. సచివాలయం ముందు మాజీ ప్రధాని వాజ్ పేయి విగ్రహం నెలకొల్పాలని తమకు ఉంది. ప్రజా సమస్యల పరిష్కరించడం మంచిదని సూచించారు. విగ్రహాల అంశాన్ని పక్కనపెట్టి, పరిపాలనపై దృష్టిసారించాలని సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు.

# 2 లక్షల రుణమాఫీ అమలు చేశాం

**- అందని వారు అధికారులను సంప్రదించాలి**

**- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి**

**తొలి అక్షరం/ఖమ్మం,ఆగస్ట్21:** రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అప్పుల్లో ఉన్నా రూ.2లక్షల వరకు రుణమాఫీ చేస్తున్నామని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఇప్పటి వరకు 22 లక్షల రైతు ఖాతాల్లో రుణమాఫీ డబ్బులు జమ చేశామని చెప్పారు. ఆధార్, బ్యాంకు ఖాతాల్లో తప్పులున్న వారికి మాత్రమే రుణమాఫీ ఆగిందన్నారు. వాటిని సరిదిద్ది రుణమాఫీ చేయాలని అధికారులను ఆశించామని చెప్పారు. రుణమాఫీ పొందలేని రైతులు.. వ్యవసాయాధికారులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రైతు వేదికలు, మండల ఆఫీసుల్లో అధికారులను పెట్టి వివరాలు తీసుకుంటామని తెలిపారు. బుధవారం ఖమ్మంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రైతుల గురించి ఏమాత్రం పట్టించుకోని, పదేళ్ల పాటు రైతుల్ని మోసం చేసిన పార్టీ మొసలి కన్నీరు కారుస్తోంది. నల్ల చట్టాలు తెచ్చి రైతులను ఇబ్బంది పెట్టిన పార్టీ కూడా మాట్లాడుతోంది. అసత్యాలు చెప్పి రైతుల్లో ఆందోళన పెంచాలని చూస్తున్నారు. రుణమాఫీపై ఎలాంటి ఆంక్షలు విధించలేదు. బ్యాంకులు, అధికారులు ఏమైనా తప్పు చేస్తే.. వాటిని సరిదిద్దే పక్రియ కొనసాగుతోంది. 41,78,892 మంది రైతులు రుణాలు తీసుకున్నారని బ్యాంకులు చెప్పాయి. వారి బకాయిలు రూ.31వేల కోట్లు ఉన్నాయి. చిన్న, సన్నకారు రైతులకు ఎక్కువగా రూ.2లక్షలలోపు రుణాలే ఉన్నాయి. రుణమాఫీ విషయంలో రైతులు ఆందోళన చెందకుండా వ్యవసాయ పనులు చూసుకోవాలి‘ అని మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు.



# కన్నయ్యనాయుడుని సన్మానించిన చంద్రబాబు

**తొలి అక్షరం/అమరావతి,ఆగస్ట్21:** ప్రముఖ సాగునీటి రంగ నిపుణులు, రిటైర్డ్ అధికారి కన్నయ్య నాయుడుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సన్మానించారు. వెలగపూడి సచివాలయంలో కన్నయ్య నాయుడుకి శాలువా కప్పి జ్ఞాపిక అందించి అభినందించారు. వరద పోటుతో ఇటీవల తుంగభద్ర జలాశయ 19వ గేటు కొట్టుకపోయింది. విషయం తెలుసుకున్న సీఎం చంద్రబాబు సమస్యను పరిష్కరించేందుకు కన్నయ్య నాయుడికి ఫోన్ చేసి అక్కడకు వెళ్లాలని కోరారు. పరిస్థితిని గాడిన పెట్టేందుకు ఎంతో శ్రమించిన కన్నయ్య నాయుడు వరద ప్రవాహం ఉధృతంగా కొనసాగుతున్న సమయంలోనే ఏపీ, కర్నాటక అధికారుల సహకారంతో స్టాప్ లాగ్ గేటు విజయవంతంగా అమర్చారు. దీంతో సుమారు 30 టీఎంసీల నీరు వృధా కాకుండా అడ్డుకోగలిగారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం కన్నయ్య నాయుడిని ప్రత్యేకంగా పిలిపించుకుని మాట్లాడారు. ప్రాజెక్టులో నీరు ఉండగానే స్టాప్ లాక్ గేటు అమర్చి నీరు వృధా కాకుండా రైతాంగానికి ఎంతో మేలు చేశారని ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర రైతాంగం తరపున కన్నయ్య నాయుడుకి సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు, తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్ డీఏలను సత్వరమే విడుదల చేయాలి: తపస్



**తొలి అక్షరం/దంతాలపల్లి,ఆగస్టు21:** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్)సభ్యత్వ అభియాన్ లో భాగంగా మండలం లోని వివిధ పాఠశాలలను సందర్శించి సభ్యత్వ నమోదు చేపించడం జరిగింది.దంతాలపల్లి మండల కేంద్రంలో దంతాలపల్లి జి ప ఉన్నత పాఠశాలలో జరిగిన సభ్యత్వ నమోదు అభియాన్ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణు మాధవరెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.తపస్ జిల్లా అధ్యక్షులు జంజిరాల నాగరాజు మాట్లాడుతూ 317 జీవో బాధితులకు తక్షణం న్యాయం చేయాలి అని డిమాండ్ చేశారు.తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షులు బండా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... డీఏ లు విడుదల చేయాలని పీఆర్సీని ప్రకటించాలని అదేవిధంగా పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు జిల్లా నాగరాజు, మండల గౌరవ అధ్యక్షులు తెమడ హరిబాబు, దంతాలపల్లి మండల అధ్యక్షులు బండా శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అమరగొండ మహేందర్, జిల్లా బాధ్యులు కాటూరి శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఫేక్ వాట్సాప్ కాల్స్‌తో తస్మాత్ జాగ్రత్త: ఎస్సై చిర్ర రమేష్ బాబు




**తొలి అక్షరం/నెల్లికుదురు,ఆగస్టు21:** ఫేక్ వాట్సాప్ కాల్స్ తో తస్మాత్ జాగ్రత్తగా ఉండవలసిన అవసర ఎంతైనా ఉందని స్థానిక ఎస్సై చిర్ర రమేష్ బాబు వెల్లడించారు.ఫేక్ ప్రొఫైల్ ఫోటో తో పోలీస్ వారము అని వాట్స్ అప్ వాయిస్ కాల్ , వీడియో కాల్ చేసి మీ అబ్బాయి గ్యాంగ్ రేప్ లో నిందితుడు,డ్రగ్స్ కేసు లో నిందితుడు..మీరు వెంటనే 50వేలు వేస్తే మీ అబ్బాయి కేసు కొట్టేస్తామని ఫేక్ కాల్స్ చేస్తున్నారని,మండల పరిధిలోని ఓ గ్రామానికి చెందిన వ్యక్తికి ఇలాంటి ఫేక్ వాట్సాప్ కాల్ రావడం జరిగిందన్నారు. నిజమైన పోలీస్ వారు ఫోన్ చేసి బ్లాక్ మెయిల్ చేయరని, ఇలాంటి ఫేక్ కాల్స్ కి సమాధానం ఇవ్వకుండా ఉండాలని, ఒకవేళ లిఫ్ట్ చేసిన కట్ చేసి వెంటనే బ్లాక్ చేయాలనీ,ఇలాంటివి నమ్మి మోసపోవద్దని..ప్రజలందరూ అప్రమతంగా ఉండాలని ఈలాంటి కాల్స్,అపరిచిత వ్యక్తులు కనపడి వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం తెలియపర్చవల్సిందిగా సూచించారు.

## ప్రభుత్వ ఆసుపత్రులలో డాక్టర్లు, సిబ్బంది బయోమెట్రిక్ యంత్రాల ద్వారా హాజరు నమోదు చేసుకోవాలి

### హనుమకొండ కలెక్టర్ ప్రావిణ్య

**తొలి అక్షరం/హనుమకొండ, ఆగస్టు 21:** ప్రభుత్వ ఆసుపత్రులలో డాక్టర్లు, సిబ్బంది బయోమెట్రిక్ యంత్రాల ద్వారా హాజరు నమోదు చేసుకొని ఆ వివరాలను గ్రూపులో అప్డేట్ చేయవలసిందిగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆసుపత్రులు సూపర్డెంట్ ల ను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఆసుపత్రుల నిర్వహణపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి ఆసుపత్రిలో బెడ్లకు నంబర్లు, వార్డులకు నెంబర్లు వేసి పేషంట్ల వివరాలను ఆసుపత్రి ముందు బోర్డులపై ప్రదర్శించాలని అన్నారు. ప్రతి ఆసుపత్రిలో త్రాగునీరు, శానిటేషన్,విద్యుత్తు, జనరేటర్లు, ప్లంబింగ్,డీజిల్ వాడకం, శివరేజి సంబంధించిన రిజిస్టర్ లను నిర్వహించాలని, వాటిని ఆసుపత్రి సూపర్డెంట్లు ప్రతిరోజు లేదా రెండు రోజులకు ఒకసారి తనిఖీ చేయాలని అన్నారు. ఆసుపత్రిలోని వార్డులలో ఉన్న లైట్లు ఫ్యాన్లు ఇతర మరమ్మత్తులు వివరాలను నమోదు చేయాలని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే నిధులు సక్రమంగా వినియోగించాలని, మంజూరైన పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఆసుపత్రిలో రాజీవ్ ఆరోగ్యశ్రీ లో నమోదైన జబ్బుల వివరాల లిస్టులను ఉంచాలని అధికారుల ను ఆదేశించారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీలను ఏర్పాటు చేసి తప్పనిసరిగా సమావేశాలు నిర్వహించాలని అన్నారు,టీ బి ఆసుపత్రి కి అంబులెన్స్ కొరకు ప్రతిపాదనలు పంపించాల్సిందిగా కోరారు. పేషంట్లకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని వారిని ఓపికతో పరీక్షించాలని సూచించారు. ఆసుపత్రులలో ఏమైనా సమస్యలు ఉంటే తెలుపవలసిందిగా అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, ఆర్డీవోలు నారాయణ, వెంకటేష్ డిఎంహెచ్వో డాక్టర్ లలిత ఆసుపత్రి సూపర్డెంట్లు, అధికారులు పాల్గొన్నారు.

## కలకత్తా హత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి

- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న
- దంతాలపల్లి సబ్ డివిజన్ కార్యదర్శి చిర్రా యాకన్న
- పిడిఎస్యు తొర్రూర్ డివిజన్ కార్యదర్శి గొడిశాల మనోజ్




**తొలి అక్షరం/దంతాలపల్లి,ఆగస్టు21:** కలకత్తా ఆర్జీకర్ మెడికల్ కళాశాల వైద్య విద్యార్థినిపై జరిగిన హత్యాచారం హత్య ఘటనకు సంఘీభావంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో ర్యాలీ నిర్వహించారు.ఘటన జరిగి ఇన్ని రోజులు అవుతున్న నిందితులపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం అనేది అనుమానం కలిగిస్తోందన్నారు.దోషులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు.బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని,మహిళలపై జరుగుతున్న అగయిత్యాలను అరికట్టడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలను తేవాలని,ముఖ్యంగా సమాజంలో పెను బూతంగా మారిన డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి త్వరితగతిన నిందితులకు ఉరిశిక్ష పడే విధంగా ప్రభుత్వాలు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉమేష్,ప్రసాద్,వీరన్న విద్యార్థులు పాల్గొన్నారు.

## జన విజ్ఞాన వేదిక మండల నూతన కమిటీ ఎన్నిక



**తొలి అక్షరం/నర్సింహులపేట,ఆగస్టు21:** జన విజ్ఞాన వేదిక నర్సింహులపేట మండలంలోని జెడ్. పి. హెచ్. ఎస్. పెద్దనాగారం ఆవరణలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ఉపాధ్యక్షులు చిర్ర యాకాంతంగౌడ్ మాట్లాడుతూ....ప్రజల కోసం సైన్స్, ప్రగతి కోసం సైన్స్, స్వాలంబన కోసం సైన్స్ అని సైన్స్ గొప్పదనాన్ని వివరించాడు.జన విజ్ఞాన వేదిక ప్రజలలో ఉన్న మూఢనమ్మకాలను పాలద్రోలడానికి అను నిత్యము పోరాడుతున్నది అని అన్నారు.జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మండల శాఖ అధ్యక్షులుగా తాళ్ళ మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గా భూక్యా నగేష్ , ఉపాధ్యక్షులు గా దాసరోజు శేషుకుమార్ లను బుధవారం ఎన్నిక చేయడం జరిగింది.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ నేటి తరం విద్యార్థుల భవిష్యత్తు సైన్స్ తో ముడిపడి ఉన్నదని,నేటి సమాజంలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడంలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మా వంతు కృషి చేస్తామని వివరించడం జరిగింది. జన విజ్ఞాన వేదిక మండల శాఖ వార్షిక నివేదిక ను ప్రవేశ పెడుతూ హెూలీ,బతుకమ్మ, చెకుముకి లాంటి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు.అనంతరం మండల శాఖ నూతన కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు యాకన్న, పెద్దనాగారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జానకి సుమన,ఉపాధ్యాయ బృందం సికిందర్,లచ్చు,రవి, వెంకటేశ్వర్లు,బాలాజీ,నర్సింహులు,నామా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొనడం జరిగింది.

## మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ నాయకులు

### - మాజీ సర్పంచ్ బండ బిక్షం రెడ్డి





**తొలి అక్షరం/నర్సింహులపేట,ఆగస్టు21:** నర్సింహులపేట బిఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా వచ్చిన పలు శాఖల అధికారులను కలిశారు.రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ నాగరాజు ఆగస్టు 15న ఉత్తమ ఉద్యోగి ప్రశంస పత్రాన్ని అందుకున్న సందర్భంగా ఎంపీడీవో మాధవి,మండల వ్యవసాయ అధికారి వినయ్ కుమార్,మండల పంచాయతీ అధికారి కిన్నర యాకయ్యను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బండ బిక్షం రెడ్డి మాట్లాడుతూ.... ప్రజలకు అందుబాటులో ఉంటూ,ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని అధికారులకు సూచించారు.సన్మానించిన వారిలో గ్రామ శాఖ అధ్యక్షుడు కొండబత్తిని జగదీశ్వర్,మాజీ ఎంపీటీసీ సభ్యుడు మిర్యాల వెంకన్న,శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ మాజీ ఛైర్మన్ బొల్లం రమేష్,మాజీ ఉప సర్పంచ్ కర్ల నాగన్న,సంకపెల్లి నరసింహా రెడ్డి,కొంపల్లి నరేష్ యాదవ్,బొమ్మిశెట్టి నర్సయ్య,మాజీ వార్డు సభ్యులు భారీ లింగన్న,దాసరోజు రామా చారి,అంకం రామకృష్ణ,ఎండి మదార్,రైతు సమన్వయ సమితి సభ్యుడు అలువాల నవీన్,రాయపాటి చంద్రా రెడ్డి,మంచినీళ్ళ నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గ్రామ విభాగ అధ్యక్షుడిగా గుగులోత్ రవి

**తొలి అక్షరం/నర్సింహులపేట,ఆగస్టు21:** మండలంలోని లోక్య తండ గ్రామ కాంగ్రెస్ విభాగ ఎన్నికలను స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జీనుకల రమేష్ ఆధ్వర్యంలో బుధవారం ఎన్నికలు నిర్వహించారు.ఎన్నికల పరిశీలకులుగా కాంగ్రెస్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు బానోత్ దస్రు నాయక్ సమక్షంలో ఏకగ్రీవంగా లోక్య తండాకు చెందిన గూగులోత్ రవి,ప్రధాన కార్యదర్శిగా గుగులోత్ రాజేష్, ఉపాధ్యక్షులుగా మూడవత్ రవి, గ్రామ కోశాధికారి సుధాకర్,గ్రామ విభాగ యూత్ అధ్యక్షుడుగా గుగులోతు శ్రీరామ్ గ్రామ కమిటీ సభ్యులుగా మూడవత్ అశోక్,ఉపేందర్,భూక్య నరసింహ,బానోతు సురేష్ ,గుగులోత్ వీరన్న ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షునికి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.అధ్యక్షులు రవి మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం తాను కృషి చేస్తానని తెలియజేశారు.పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందేలా తమ వంతు కృషి ఉంటుందన్నారు. తన ఎన్నికకు సహకరించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు గుగులోతు రాజేందర్,వెంకట్ రామ్,దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఆంక్షలు లేకుండా అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలి

### - తహసిల్దార్ నాగరాజుకు వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు



**తొలి అక్షరం/నర్సింహులపేట,ఆగస్టు21:** ఆంక్షలు లేకుండా అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని నర్సింహులపేట గ్రామ శాఖ అధ్యక్షుడు కొండబత్తిని జగదీశ్వర్,మాజీ సర్పంచ్ బండ బిక్షం రెడ్డి అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ నాగరాజుకు,మండల వ్యవసాయ అధికారి వినయ్ కుమార్ కు వినతి పత్రాలను బుధవారం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ...ప్రతి రైతుకు రెండు లక్షలను బ్యాంకుల ఖాతాల్లో జమ చేయాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని మండిపడ్డారు.ఆంక్షలు విధించి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.రుణమాఫీ కోసం బ్యాంకులు,వ్యవసాయ శాఖ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి రైతులకు తీసుకువచ్చారని మండిపడ్డారు.ఇకనైనా ప్రభుత్వం దిగిరాకుంటే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు మిర్యాల వెంకన్న,శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ మాజీ ఛైర్మన్ బొల్లం రమేష్,మాజీ ఉప సర్పంచ్ కర్ల నాగన్న,సంకపెల్లి నరసింహా రెడ్డి,కొంపల్లి నరేష్ యాదవ్,బొమ్మిశెట్టి నర్సయ్య,మాజీ వార్డు సభ్యులు భారీ లింగన్న, దాసరోజు రామా చారి,అంకం రామకృష్ణ,ఎండి మదార్,రైతు సమన్వయ సమితి సభ్యుడు అలువాల నవీన్,రాయపాటి చంద్రా రెడ్డి,మంచినీళ్ళ నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఒడి ప్రేమ శరణాలయము ఆశ్రమంను సందర్శించిన జూనియర్ సివిల్ జడ్జి ఛైర్మన్ మండల న్యాయ సేవ సంస్థ మట్ట సరిత




**తొలి అక్షరం/దంతాలపల్లి,ఆగస్టు21:** ప్రపంచ సీనియర్ సిటిజన్ స్డే సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి మరియు ఛైర్మన్ మండల న్యాయ సేవ సంస్థ తొర్రూర్ మట్ట సరిత,దంతాలపల్లి మండలంలోని పెద్ద ముప్పారం అమ్మ ఒడి ప్రేమ శరణాలయము ఆశ్రమంను సందర్శించారు.ఈ సందర్భంగా వారు వృద్ధుల బాగోగులను అడిగి తెలుసుకున్నారు.ఆశ్రమం వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. వృద్ధుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఉచిత న్యాయ సేవా సంస్థల ద్వారా అందిస్తున్న ఉచిత న్యాయ సేవలను వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు దారం కుమారస్వామి,దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు,ఇతర ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

## మెడికో విద్యార్థినిపై అత్యాచారం చేసిన అంతకులను కఠినంగా శిక్షించాలి

### - ఐకెపి జిల్లా అధ్యక్షురాలు వేల్పుల సుశీల



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఆగస్టు21:** బెంగాల్ రాష్ట్రం కలకత్తా నగరంలో మెడికల్ విద్యార్థినిపై అత్యాచారం చేసిన అంతకులను కఠినంగా శిక్షించాలని మహిళలకు రక్షణ కల్పించాలని వేల్పుల సుశీల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఐకెపి జిల్లా అధ్యక్షురాలు వేల్పుల సుశీల పాల్గొని మాట్లాడుతూ....మెడికో విద్యార్థిని అత్యాచార ఘటన దురదృష్టకరం అన్నారు.అత్యాచార ఘటనకు పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.దేశంలో రాష్ట్రంలో మహిళలకు రక్షణ కల్పిస్తామని నమ్మబలికిన ప్రభుత్వాలు గద్దెనెక్కిన తర్వాత వాటి ఊసే లేకపోవడం దుర్మార్గమని వారు అన్నారు.మహిళలకు ప్రత్యేకమైన పథకాలు పెట్టి మరియు రక్షణ కల్పిస్తామని చెప్పి నేడు మానవ మృగాల చేతుల్లో బలి అవుతున్న పట్టించుకోకుండా రోజులు గడుస్తున్న దుండగున్ని పట్టుకోక పోవడం ఎంత వరకు సమంజసం అని మహిళలకు నాటికి నేటికీ రక్షణ కరువైందని వెంటనే ప్రభుత్వం నిందితున్ని పట్టుకొని శిక్షించాలని అప్పుడే విధ్యర్థినికిచ్చే నిజమైన నివాళి అని అన్నారు.తక్షణమే నిందితులను శిక్షించాలని మహిళలకు రక్షణ కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఐకెపి ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని వారు ప్రభుత్వాలను హెచ్చరించారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఆగస్టు21:** అక్రమంగా నిలువ ఉంచి తరలించేందుకు సిద్ధంగా ఉన్న 90 క్వింటాళ్ల పిడిఎస్ రేషన్ బియ్యాన్ని పక్కా సమాచారంతో తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్ తన సిబ్బందితో దాడి చేసి పట్టుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని పిండిప్రోలు గ్రామంలోని ఓ వెంచర్ ఒక వాహనంలో 150 బస్తాలు,ఇంకో వాహనంలో 30 బస్తాల రేషన్ బియ్యాన్ని డంప్ చేసి బుధవారం తెల్లవారు జామున ఉదయం నాలుగు గంటలకు తరలిస్తుండగా దాడి చేసి పట్టుకున్నారు. పట్టుబడిన రేషన్ బియ్యాన్ని సరిహద్దు రాష్ట్రమైన ఆంధ్ర ప్రాంతానికి తరలిస్తున్నట్లుగా పోలీసులు తెలిపారు.బియ్యాన్ని తరలిస్తున్న మడికంటి రాము(పిండిప్రోలు),చేప్రోలు వాసి కోటపల్లి మణికంఠ,ఖమ్మం కాల్వ ఒడ్డు వాసి నేరెళ్ల గిరి,రూరల్ మండలంలోని ముత్తగూడెం రేషన్ డీలర్ తిప్పారెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి,ఆంధ్రాకు చెందిన బియ్యం వ్యాపారస్తుడు శ్రీనివాస్ రెడ్డి తో సహా వాహనాలపై పై కేసు నమోదు చేశామని ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎస్సై రాఘవయ్య,సిబ్బంది లుణావత్ వెంకటేశ్వర్లు,వీరస్వామిలు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందడుగు

**- రాజకీయ శిబిరంలోకి భూపాల్ నాయక్**
**- నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ విస్తారనే లక్ష్యం**
**- సర్పంచ్, ఎంపిటిసిల ఆశావహులతో ఈనెల 25న ముఖాముఖి కార్యక్రమం - ఇప్పటికే మండల ఇన్చార్జిలతో సమావేశం - ఈ ఎన్నికల్లో విజయం తమదే- భూపాల్ నాయక్ టీమ్ నర్సింహులపేట మండల ఇంచార్జ్ చిలిమెల్ల గణేష్**

**తొలి అక్షరం/నర్సింహులపేట,ఆగస్టు21:** డోర్నకల్ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా కిసాన్ పరివార్ అధినేత ననావత్ భూపాల్ నాయక్ ఆలోచన చేస్తున్నట్లు భూపాల్ నాయక్ టీమ్ నర్సింహులపేట మండల ఇంచార్జ్ చిలిమెల్ల గణేష్ పేర్కొన్నారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం కేంద్రంలో ఆయన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల నుండి భూపాల్ నాయక్ డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. యువతకు,



రైతాంగానికి భరోసా ఇచ్చి, భవిష్యత్తుకు భరోసా పేరుతో గతంలో ఐదు పథకాల ప్రకటన విడుదల చేశారని పేర్కొన్నారు. డోర్నకల్ నియోజకవర్గంలోని మెజారిటీ ప్రజల అభీష్టం మేరకే పరివార్ అధినేత ననావత్ భూపాల్ నాయక్ రాజకీయాల్లోకి వచ్చారని ఆయన తెలిపారు. డోర్నకల్ నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి అనగా నర్సింహులపేట,దంతాలపల్లి,మరిపెడ, చిన్నగూడూరు, కురవి,సిరోలు, డోర్నకల్ మండలాల పరిధిలోని వివిధ గ్రామాలలో నుంచి వార్డ్ మెంబర్ ఆశావాహులు, సర్పంచ్, ఎంపీటీసీ ఆశావాహులతో ఈ నేల 25 న కురవి మండలం కందికొండ (స్టేజి) "శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఫంక్షన్ హాల్ " లో ఆదివారం ఉదయం 10.30 కు మీటింగ్ నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఏదేమైనా ఈ ఎన్నికల్లో విజయం తమదేనని ధీమా



వ్యక్తంచేశారు. ఆసక్తి, ప్రజాసేవ చేయాలనే సంకల్పంతో ఉన్నవారు సెల్ నెంబర్ 9440057073 ను సంప్రదించాలని కోరారు. వీటితో పాటు హైదరాబాద్ కొండాపూర్ లో కిసాన్ పరివార్ బ్రాంచ్‌ను రేపు ప్రారంభోత్సవం చేస్తున్నట్లుగా ఆయన తెలిపారు. అతి త్వరలో మండలానికి ఒకటి చొప్పున కిసాన్ పరివార్ ఆఫీస్ లు ప్రారంభం అయ్యే అవకాశాలు ఉన్నాయని ఆయన తెలిపారు.

## బంగారు పతకం సాధించిన విద్యార్థినిని అభినందించిన మంత్రి



**తొలి అక్షరం/మంథని,ఆగస్టు 21:** హర్యానా రాష్ట్రంలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటె పోటీల్లో జపాన్ సితోరియు కరాటే లో మంథని పట్టణానికి చెందిన విద్యార్థిని మెట్టు హాసిని అత్యంత ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించింది. కరాటే శిక్షకులు రాష్ట్ర కాయ్ రిఫరీ కమిషన్, కావేటి సమ్మయ్య ఆధ్వర్యంలో జపాన్ షిటో రియు కరాటే అకాడమీ లో బంగారు పతకం సాధించిన విద్యార్థిని మెట్టు హాసిని ని బుధవారం రోజున తెలంగాణ ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రశంస పత్రం అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా బంగారు పతకం సాధించడానికి కృషి చేసిన కరాటే మాస్టర్ కావేటి సమ్మయ్య ను మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ అభినందించారు.

## మాలల ఐక్యతతో బంధు విజయవంతం

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఆగస్టు21:** ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకంగా జాతీయ రాష్ట్ర నాయకుల పిలుపుమేరకు తిరుమలాయపాలెం మండలంలో మాలల ఐక్యతతో భారత్ బంద్‌ను మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో విజయవంతమైనది. ఆగస్టు 1 - 2024 అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ తీర్పుకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా షెడ్యూల్ కులాలు మొత్తం సుప్రీంకోర్టు తీర్పును పునర్ పరిశీలించాలని డిమాండ్ చేస్తూ భారత్ బంద్ కు పిలుపునివ్వడం జరిగింది. ఈ పిలుపులో భాగంగా ఖమ్మం జిల్లాలో ఉండబడినటువంటి అన్ని సంఘాల మాలల యూనిటీ ఆధ్వర్యంలో భారత్ బంద్ కార్యక్రమాన్ని తిరుమలయపాలెం మండలంలో ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు,వ్యాపార వర్గాలు బ్యాంకులు,పెట్రోల్ బంకులు రహదారులు ద్రిగ్బంధం చేస్తూ బంద్ నిర్వహించడం



జరిగింది. అనేక విద్యాసంస్థలకు వెళ్లి సంబంధిత వారితో మాట్లాడి బంద్ పాటించమని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ భారత్ బంద్ కు సపోర్ట్ చేస్తూ జిల్లాలో ఉండబడినటువంటి ప్రభుత్వ ప్రవేట్ విద్యాసంస్థలు వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా బందును పాటించినారు అలాగనే జిల్లాలో ఉండబడినటువంటి శాంతిభద్రతలను నిర్వహిస్తున్న పోలీస్ డిపార్ట్మెంట్ అధికారులు కూడా ఉద్యమకారులకు సపోర్ట్ చేస్తూ సహకరించినారు.



ఉద్యమకారులు కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా శాంతియుతంగా బంద్ నిర్వహించినారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ మాల మహానాడు మండల అధ్యక్ష కార్యదర్శులు పప్పుల ప్రసాద్ కాశమల్ల మహేందర్ నాథ్ యూనిటీ ఆఫ్ మాల మండల అధ్యక్ష, కార్యదర్శులు గుజ్జ రామకృష్ణ, దామళ్ల ఉపేందర్ మరియు నాయకులు కొప్పుల అశోక్, కమటం లక్ష్మణ్, పప్పుల శ్రీను,సందు రాజు, గుజ్జ సతీష్, తదితర నాయకులు కార్యకర్తలు పెద్దలు భారత్ బంద్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కోవర్టుల పై మావోయిస్టుల డేగ కన్ను



**తొలి అక్షరం/మేడ్చల్,ఆగస్టు 21:** నర్సింగ్ విద్యార్థి పల్లెపాటి రాధను హతమార్చిన మావోయిస్టులు ఆరేళ్ల క్రితం మావోయిస్టు పార్టీలో చేరిన రాధ అలియాస్ నీల్సో..పోలీసులకు కోవర్టుగా మారిందని సమాచారంతో హత్య చేసిన మావోయిస్టులు లేఖలో పేర్కొన్న మావోయిస్టు పార్టీ.3 నెలల క్రితమే రాధ పై అనుమానంతో కమాండర్ బాధ్యతల నుంచి తొలగించ మన్నారు. రాధ పార్టీ కీలక సమాచారాన్ని ఇంటెలిజెన్స్ పోలీసులకు వెల్లడించిందంటూ మావోయిస్టు పార్టీ ఒక ప్రకటనలో తెలిపారు.


# జనాభా దామాష ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలి: బీఎస్పీ డిమాండ్

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),ఆగస్టు21:** భారత్ బంద్‌లో పాల్గొన్న బీఎస్పీ నాయకులు ఆర్థిక వెనుకబాటు తో కాకుండా జనాభా దామాషా ప్రకారం ఎస్సి,ఎస్టి,బిసి లను వర్గీకరించి రిజర్వేషన్లు కల్పించాలని బీఎస్పీ పాలకుర్తి నియోజకవర్గం అధ్యక్షులు ఈదునూరి ప్రసాద్ డిమాండ్ చేశారు. ఎస్సి,ఎస్టి వర్గీకరణకు వ్యతిరేకంగా ఎస్సి,ఎస్టి సంఘాలు ఇచ్చిన భారత్ బంద్ కార్యక్రమంకు బీఎస్పీ అధినేత్రి,ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మాయావతి పిలుపు మేరకు బుధవారం దేశ వ్యాప్తంగా బీఎస్పీ నాయకులు బంద్ లో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా తొర్రూర్ డివిజన్ కేంద్రంలో జాతీయ మాల మహానాడు నాయకులతో కలిసి ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా చేపట్టడం జరిగింది. అనంతరం డివిజన్ కేంద్రంలో అన్ని ప్రైవేటు విద్యాసంస్థలు గవర్నమెంట్ స్కూల్,కాలేజ్,బ్యాంకింగ్ సేవలు,వారి సహకారం తో బంద్ చేయడం జరిగింది. ఈ సంధ్బంగా ఆయన మాట్లాడుతూ ఎస్సి,ఎస్టి వర్గీకరణ కుట్ర కొంత మంది నాయకుల స్వలాభం కోసమేనని ఆయన ఆరోపించారు. బిసి వర్గీకరణ గతం




లోనే చేసినప్పటికీ బిసి లల్లో తెలంగాణ లో 38 ఉప కులాలు నేటికీ సంచార జాతులుగానే వున్నాయని తెలిపారు. అలాంటప్పుడు ఎస్సి,ఎస్టి వర్గీకరణ తో లాభం ఏమిటి అని ఆయన ఆన్నారు. బిఎస్పి వ్యవస్థాపకులు కాన్షీరాం చెప్పినట్లు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వము యుపిఎస్సి పరీక్షలు నిర్వించకుండా రాజ్యంగ విరుద్ధం గా దొడ్డి దారిన ఆర్ఎస్ఎస్ RSS కార్యకర్త లకు మాత్రమే ఐఏఎస్ స్థాయి నియామకాలు చేశారు అని ఆయన అన్నారు. 2020 లో ఇదే సుప్రీం కోర్టు ధర్మాసనం ఐదుగురు న్యాయ నిపుణుల తో కూడిన బెంచ్ ఎస్సి వర్గీకరణ అసాధ్యం అని చెప్పగా ఇదే సుప్రీం కోర్టు ఏడుగురు సభ్యులు ధర్మాసనం ఎస్సి, ఎస్టి వర్గీకరణ ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలకు ఎంతవరకు సమంజసం అని అన్నారు. ఈడబ్ల్యూఎస్ కోటా లో ఒసి లకు 10 శాతం రిజర్వేషను సుప్రీం కోర్టు ద్వారా కాకుండా పార్లమెంటు ద్వారా బిల్లు పెట్టి వెంటనే అమలు చేయడం ఏమిటి అని ఆయన అన్నారు. జనాభా దామాషా ప్రకారం మాత్రమే వర్గీకరించి రిజర్వేషన్లు కల్పించాలని ఆయన అన్నారు. నాయకులు ఈదునూరి శ్రీకాంత్, మంగలపెల్లి శ్రీకాంత్,నాగన్న,రాజ్ కుమార్,వరుణ్, వినయ్,రాజు,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యంగా నిర్మాణ పనులు



**తొలి అక్షరం/కాటారం,ఆగస్టు 21:** కాటారం రోడ్డు మరమత్తు పనులను నిమ్మకు నీరెత్తినట్లు చేస్తున్నారని ప్రజలు అధికారుల పట్ల వాహన చోదకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. దన్వాడ శంకరంపల్లి, దేవరంపల్లి,గ్రామం నుండి ఈ రోడ్డున ఎన్నో వ్యక్తిగత వ్యవసాయ పనులకి నిత్యం వెళ్ళుతూ ఉంటారు. రోడ్డు మిద దుమ్ము లేవకుండా కనీసం జాగ్రత్త చర్యలు మరిచారని బాటసారులు భావిస్తున్నారు. వాటర్ ట్యాంకర్లు తో వాటర్ కూడ కొట్టడం లేదు. దాని వల్ల దుమ్ము రోడ్డు ప్రక్కన ఉన్న పత్తి చెన్లు దుమ్ముతో చెడిపోతున్నాయని దానివల్ల వ్యవసాయ దారులు నష్టపోయి ప్రజలు ఇబ్బందికి గురవుతున్నారని తెలిపారు. కాళేశ్వరం నుండి సిరోంచకు, మహారాష్ట్ర, గడిచిరోల్లి రాష్ట్రాలకు లింక్ గా ఉన్నా హైవే ఇలా అసంపూర్తిగా ఉండటం వలన ప్రయాణికులు చాల ఇబ్బందిగా గమ్యస్థానాలకు చేరుతున్నారన్నారు. ఆర్ఎండి డిపార్ట్మెంటు భాధ్యతగ అధికార యంత్రాంగం చొరవ తీసుకోని ప్రయాణదారులకి ఏ లాంటి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని ప్రజలు భావిస్తున్నారు. భవిష్యత్తులో ఈ రోడ్డు మార్గం ఏమైనా ప్రమాదం జరిగినప్పుడు దానికి ఆర్ అండ్ డి అధికార పాలకవర్గం బాధ్యత వహించవలసి వస్తుందని ప్రజలు భావిస్తున్నారు.



# అభివృద్ధిలో ఆదర్శవంతంగా మంథని తీర్చిదిద్దుతాం

**తొలి అక్షరం/మంథని ప్రతినిది, ఆగస్టు21:** మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం రూపొందించిందని మహిళలు వ్యాపారాలలో రాణించి గొప్పగా ఎదగాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆకాంక్షించారు. బుధవారం రోజున రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మంథనిలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి ప్రారంభించారు. 15వ ఆర్థిక సంఘం నిధులు 24 లక్షల 50 వేల రూపాయలతో మంథని పట్టణంలో పారిశుధ్య నిర్వహణకు కొనుగోలు చేసిన 3 స్వచ్ఛ ఆటో లను మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ అభివృద్ధిలో మంథని పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దే దిశగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. టి.యూ.ఎఫ్.ఐ.డి.సి క్రింద 13 కోట్ల 95 లక్షల రూపాయలతో 7 ప్యాకేజీలలో మంథని పట్టణం లోని ప్రతి వార్డుకు సిసి రోడ్లు సిసి డ్రైయిన్లు కల్పించేలా శంకుస్థాపన చేసుకున్నామని ఈ పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని అన్నారు. మంథని పట్టణం లో నూతన పురపాలక భవనం సమీకృత వెజ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణం మొదలగు అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు దిశగా ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పేదలకు



గృహావసరాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా 500 రూపాయలకే సబ్సిడీ గ్యాస్ సిలిండర్ వంటి పలు పథకాలను అమలు చేశామని తెలిపారు. మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం రూపొందించిందని వచ్చే 5 సంవత్సరాల కాలంలో లక్ష కోట్ల బ్యాంకు రుణాలు అందజేసి మహిళలచే వివిధ వ్యాపార వాణిజ్య యూనిట్ల స్థాపనకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో పావుల వడ్డీ పథకాన్ని ప్రారంభించి స్వ శక్తి మహిళా సంఘాల సభ్యులను లక్షాదికారులను చేశామని మంత్రి గుర్తు చేశారు. మహిళలచే 12 రకాల వాణిజ్య వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు అవకాశాలు గుర్తిం చామని మార్కెట్ లో డిమాండ్ ప్రకారం వ్యాపార యూనిట్లు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మంథని ప్రాంతంలో 40 లక్షల వ్యయంతో 25 మహిళా సంఘాలచే మైక్రో ఎంటర్ప్రైజెస్ ఏర్పాటు చేశామని అన్నారు. ప్రస్తుతం 165 మహిళా సంఘాలకు 20 కోట్ల 67 లక్షల బ్యాంక్ లింకేజీ రుణం పంపిణీ చేస్తున్నామని వీటినీ మహిళలు వినియో గించుకుని వ్యాపార రంగంలో ఎదగాలని మంత్రి ఆకాంక్షించారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం అమలు విషయంలో స్థానిక సంస్థ అదనపు కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపాలని మంత్రి సూచించారు. ఒక సంవత్సర కాలంలో క్వాలిటేటివ్ చేంజ్ రావాలని స్వశక్తి మహిళా సంఘాల రుణాలు సద్వినియోగం అయ్యే విధంగా ప్రణాళికబద్ధంగా పనిచేయాలని మంత్రి సూచించారు. ఎంపి గడ్డం వంశీ కృష్ణ మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంగా అభివృద్ధి పనులు చేపట్టకపోవడం వల్ల మంథని వెనుకబడిందని దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహించి పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద మహిళా సంఘాలకు అందించే రుణాలను సద్వినియోగం చేసుకుంటూ మహిళలు వ్యాపార రంగంలో ఎదగాలని ఎంపీ కోరారు. మంథని పట్టణంలో నేడు ప్రారంభించిన 3 స్వచ్ఛ ఆటోలను వినియోగిస్తూ పారిశుద్ధ్య నిర్వహణ మెరుగుపడే విధంగా చూడాలని అధికారులకు ఎంపీ సూచించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ, మంథని మున్సిపల్ చైర్ పర్సన్ రమ, మరియు కౌన్సిలర్స్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ మండల కాంగ్రెస్ నాయకులు మంథని రెవెన్యూ డివిజన్ అధికారి వి. హనుమా నాయక్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

# బాబర్ అజామ్ చెత్త రికార్డు.. కెరీర్‌లో చెరగని మచ్చ



రావల్పిండి వేదికగా బంగ్లాదేశ్‌తో జరుగుతున్న తొలి టెస్టులో పాకిస్థాన్ స్టార్ బ్యాటర్ బాబర్ అజామ్ ఎదుర్కొన్న రెండో బంతికే డకౌటయ్యాడు. షోరిపుల్ ఇస్లామ్ వేసిన బంతిని లెగ్‌సైడ్ వైపు షాట్‌కు యత్నించి వికెట్ కీపర్ లిటన్ దాస్ చేతికి చిక్కాడు.లిటన్ దాస్ కుడివైపునకు అద్భుతంగా డైవ్ చేస్తూ ఒంటిచేత్తో క్యాచ్‌ను అందుకున్నాడు.అయితే డకౌట్ అయిన బాబర్ అజామ్ ఈ క్రమంలో కోరుకోని రికార్డు నమోదు చేశాడు. స్వదేశంలో టెస్టుల్లో బాబర్ డకౌటవ్వడం ఇదే తొలిసారి. మొత్తంగా అతని టెస్టు కెరీర్‌లో ఎనిమిదో సారి పరుగులేమి చేయకుండా పెవిలియన్‌కు చేరాడు. 2021లో హరారేలో జింబాబ్వే చేతిలో డకౌటైన తర్వాత ఖాతా తెరవకుండా ఔటవ్వడం ఇదే ప్రథమం.వన్డే వరల్డ్ కప్–2023లో పాకిస్థాన్ ఘోర వైఫల్యానికి బాధ్యత వహిస్తూ బాబార్ అజామ్ అన్ని ఫార్మాట్లకు కెప్టెన్సీ నుంచి తప్పుకున్న విషయం తెలిసిందే. అయితే టీ20 వరల్డ్ కప్–2024కు అజామ్‌కు మరోసారి సారథి బాధ్యతలు అందించారు. ఈ మెగాటోర్నీలో పాకిస్థాన్ దారుణంగా విఫలమైంది. గ్రూప్ స్టేజ్‌లోనే టోర్నీ నుంచి నిష్క్రమించింది.29 ఏళ్ల బాబర్ అజామ్ 53 టెస్టులు, 117 వన్డేలు, 123 టీ20లు ఆడాడు. టెస్టుల్లో 3898 పరుగులు, వన్డేల్లో 5729, టీ20ల్లో 4145 పరుగులు చేశాడు. ఇక పాకిస్థాన్–బంగ్లాదేశ్ టెస్టు విషయానికొస్తే..మొదటి రోజు ఆటకు వరుణుడు తీవ్రంగా ఆటంకం కలిగించడంతో 41 ఓవర్ల పాటు మాత్రమే ఆట కొనసాగింది. తొలి రోజు ఆట ముగిసేసమయానికి పాకిస్థాన్ నాలుగు వికెట్లు కోల్పోయి 158 పరుగులు చేసింది.బంగ్లాదేశ్ బౌలర్లు చెలరేగడంతో పాకిస్థాన్ 16 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది. అబ్దుల్లా షఫీక్ (2), షాన్ మసూద్ (6), బాబర్ అజామ్ (డకౌట్) నిరాశపరిచారు. ఈ దశలో బ్యాటింగ్‌కు వచ్చిన సౌద్ షకీల్ (57 నాటౌట్‌బీ 92 బంతుల్లో, 5 ఫోర్లు)తో కలిసి ఓపెనర్ సయీమ్ అయుబ్ (56బీ 98 బంతుల్లో, 4 ఫోర్లు, 1 సిక్సర్) ఇన్నింగ్స్ చక్కదిద్దాడు. వీరిద్దరు అర్ధశతకాలు సాధించి నాలుగో వికెట్‌కు 98 పరుగుల భాగస్వామ్యాన్ని నమోదుచేశారు.

# కోహ్లి మారిపోయాడనేది అబద్ధం: అమిత్ మిశ్రాకు కౌంటర్ ఇచ్చిన చావ్లా



ఫేమ్ వచ్చిన తర్వాత స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లి మారిపోయాడని సీనియర్ స్పిన్నర్ అమిత్ మిశ్రా గత నెలలో సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. అయితే ఈ వ్యాఖ్యలను మరో సీనియర్ స్పిన్నర్ పీయూష్ చావ్లా ఖండించాడు.కోహ్లి ఏం మారలేదని, గతంలో ఉన్నట్లుగానే అందరితో మంచిగా ఉన్నాడని చావ్లా తెలిపాడు.అసలేం జరిగిందంటే..ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న అమిత్ మిశ్రా కోహ్లిపై ఘాటు విమర్శలు చేశాడు. రోహిత్ శర్మతో పోలుస్తూ కోహ్లి వ్యవహార శైలి బాగోలేదని, డబ్బు, ఫేమ్‌తో మారిపోయాడని మిశ్రా అన్నాడు. కెప్టెన్సీకి ముందు కోహ్లి ఒకలా, తర్వాత మరోలా ఉన్నాడని తెలిపాడు. కానీ రోహిత్ మాత్రం ఎప్పటికీ ఒకేలా ఉన్నాడని, హిట్‌మ్యాన్ స్వభావం ఏం మారలేదని పేర్కొన్నాడు.ఈ వ్యాఖ్యలు తీవ్ర దుమారానికి దారితీశాయి. అమిత్ మిశ్రా వ్యాఖ్యలను కొందరు నేరుగా, మరికొందరు పరోక్షంగా ఖండించారు. తాజాగా ఆ జాబితాలో పీయూష్ చావ్లా చేరాడు. అమిత్ మిశ్రాకు స్ట్రాంగ్ కౌంటర్ ఇస్తున్నట్లుగా కోహ్లి గురించి వివరించాడు. "గత 10–15 ఏళ్లు మందు విరాట్ కోహ్లి ఎలా ఉన్నాడో.. ఇప్పుడు అలానే ఉన్నాడు. అతనితో నా అనుభవం ఎప్పుడూ మంచిగానే ఉంది. మేం మంచి స్నేహితులం""ఆసియా కప్ జరుగుతున్న సమయంలో విరాట్ కోహ్లి బౌండరీ లైన్ వద్ద ఫీల్డింగ్ చేస్తున్నాడు. అదే సమయంలో కామెంటరీ స్టింట్ కోసం నేను అక్కడే ఉన్నాను. కోహ్లి నా దగ్గరకు వచ్చి.. 'చావ్లా.. తినడానికి ఏమైనా ఆర్డర్ ఇద్దాం' అన్నాడు. గత 15 ఏళ్ల క్రితం కూడా కోహ్లి అలానే నాతో మాట్లాడేవాడు" అని చావ్లా గుర్తుచేసుకున్నాడు.కాగా, టీ20 వరల్డ్ కప్ ఫైనల్ అనంతరం విరామం తీసుకున్న విరాట్ కోహ్లి.. టీమిండియా నయా కోచ్ గౌతమ్ గంభీర్ అభ్యర్థన మేరకు శ్రీలంక వన్డే సిరీస్‌కు అందుబాటులోకి వచ్చాడు. అయితే లంకతో జరిగిన సిరీస్‌లో కోహ్లి విఫలమయ్యాడు. 24, 14, 20 పరుగుల మాత్రమే చేశాడు. సెప్టెంబర్ 19 నుంచి ప్రారంభం కానున్న బంగ్లాదేశ్ టెస్టు సిరీస్‌కు కోహ్లి తిరిగి తన బ్యాటుకు పనిచెప్పనున్నాడు.

# ఫొటోగ్రాఫర్లకు షాకిచ్చిన సచిన్...



భారత లెజెండరీ ఆటగాడు సచిన్ టెండూల్కర్ ఆటకు వీడ్కోలు పలికి 11 ఏండ్లు గడుస్తున్నా.. అతడి ఆకర్షణ మాత్రం ఇసుమంత కూడా తగ్గలేదు.సచిన్ ఎక్కడ కంటపడినా ఫొటోగ్రాఫర్లు తమ కెమెరాలకు పని చెబుతూనే ఉన్నారు. అలాంటిది ఈ దిగ్గజ ఆటగాడు ఫొటోగ్రాఫర్లకు ఊహించని షాకిచ్చాడు. అసలేం జరిగిందంటే..? తాజాగా బాలీవుడ్ ఫ్యాషన్ డిజైనర్ ఎకా లఖానీ ఎంగేజ్‌మెంట్‌కు సచిన్ కుటుంబసమేతంగా వెళ్లాడు. భార్య అంజలి, కూతురు సారా టెండూల్కర్‌తో కలిసి ఆ వేడుకకు హాజరయ్యాడు. అక్కడ మాస్టర్ బ్లాస్టర్ ఫ్యామిలీతో పాటు కెమెరాలకు ఫోజిచ్చాడు. ఆ తర్వాత ఫొటోగ్రాఫర్లు సారా సోలో ఫొటో తీయాలనుకున్నారు. అయితే.. సచిన్ మాత్రం వాళ్ల ఆశలపై నీళ్లు చల్లాడు. కూతురు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో 'నో' అని చెప్పాడు.

# ప్రపంచంలో మొదటి జర్నలిస్టు మాదిగే






**- జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది - తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం - మాదిగలకు 12 శాతం వాటా ఇవ్వాల్సిందే - మాదిగ జేఏసీ రాష్ట్ర చైర్మన్ పిడమర్తి రవి - జర్నలిస్టుల సమస్యలు పరిష్కారమయ్యేంతవరకు పోరాటం కొనసాగిస్తాం - తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బూరుగుల నాగేందర్ మాదిగ**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్టు21:** ప్రపంచంలోనే మొదటి జర్నలిస్టు మాదిగేనని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి గారి ప్రీతం అన్నారు.బుధవారం హైదరాబాద్ రవీంద్రభారతిలో తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బూరుగుల నాగేందర్ మాదిగ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర ప్రథమ మహాసభకు వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు.రాజుల కాలంలో ప్రస్తుత కాలంలో మాదిగలే డప్పులు భుజాన వేసుకోని వీధి వీధిల్లో తిరుగుతూ మొదటి సమాచారం అందించిన తొలి జర్నలిస్టులుగా నిలిచారని గుర్తు చేశారు.మాదిగలంతా గుంపులు గుంపులుగా ఉన్నామని మనకు సమస్యలు సంభవిస్తే ఒక గ్రూపుగా ఉండలేకపోవడం మన జాతి దురదృష్టం అని ఇప్పటికయిన మన జాతి ఒక గ్రూపుగా ఉండాలని అన్నారు.మనమంతా కలిసి పోరాడితే మనల్ని ఆపేవారు రాష్ట్రంలో గాని దేశంలోగాని ఎవరు లేరనే విషయం ప్రతి ఒక్కరూ గుర్తుఎరిగి పనిచేయాలని అన్నారు.రాష్ట్రంలో అక్కడక్కడ మాదిగ మాదిగ ఉప కులాల జర్నలిస్టు లు నిజాన్ని నిర్భయంగా రాయడం వలన పలుచోట్లా దాడులు కూడా జరిగాయి అన్నారు. మనమంతా ఐకమత్యంగా ఉండి పోరాడాలని జర్నలిస్టులపై దాడులు జరిగితే చూస్తూ ఊరుకోబోనని సభ ముఖంగా జర్నలిస్టులకు భరోసా కల్పించారు. జిల్లా, రాష్ట్ర స్థాయి అక్రెడేషన్ కమిటీలలో మనజాతి వారు ఉండేలా తగు చర్యలు తీసుకునేలా ప్రభుత్వంతో మాట్లాడి కమిటీలో ఉండేలాగా చూస్తానని హామి ఇచ్చారు.ముఖ్యంగా మనలాంటి పేద జర్నలిస్టులకు అందనిది ఏదైనా ఉందంటే అది విద్యా వైద్యం అని ప్రతి జర్నలిస్టులకు విద్యా వైద్యం అందేలా జర్నలిస్టుల కుటుంబాలకు హెల్త్ కార్డులు అందేలా ముందుండి పనిచేస్తానని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల కోసం ఇంటి స్థలాలను ఇచ్చేందుకు సిద్దంగా ఉందని ప్రతి మండలంలో ఉన్నటువంటి జర్నలిస్టులకు అందేలా చూస్తానని హామిని ఇచ్చారు.ఎస్సీ వర్గీకరణ మనకు విద్యా వైద్యం,ఉద్యోగాలలో రిజర్వేషన్లు తప్పకుండ కావాలన్నారు.ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మాదిగ జేఏసీ రాష్ట్ర చైర్మన్ పిడమర్తి రవి మాట్లాడుతూ మాదిగలకు 12 శాతం రిజర్వేషన్లు అమలయ్యేంతవరకు పోరాడాలని పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణ పోరాటం న్యాయమైనదని గుర్తించి సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిందని గుర్తు చేశారు. తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ మాట్లాడుతూ...జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం కొనసాగుతుందని అన్నారు.రాష్ట్రంలో కొంతమంది కుల సంఘాల జర్నలిస్టు ఉద్యమాలను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేస్తున్నారని అలాంటి వ్యాఖ్యలు చేస్తే భవిష్యత్తులో వారికి తగిన బుద్ధి చెప్తామన్నారు. ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు హెల్త్ కార్డు ఇవ్వడంతోపాటు ఇంటి స్థలాలు ఇచ్చేంతవరకు ఉద్యమిస్తామని చెప్పారు.ఈ సందర్భంగా బహుజన కళాకారులు పాడిన పాటలు సభికులను ఆకట్టుకున్నాయి.ఈ మహాసభలో రాష్ట్ర గౌరవ సలహాదారులు వత్తుల రఘుపతి, జిలకర కృష్ణకర్,పస్తం సైదులు,సుంచు లింగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తక్కల్లపల్లి రాజేందర్,రాష్ట్ర ఉపాధ్యక్షులు కాటేపాగ హుస్సేన్, మైలారపు ప్రేమ్ కుమార్ రాష్ట్ర కార్యదర్శులు సుక్క అశోక్, అంకగళ్ల కరుణాకర్,దుబ్బ నాగేష్,కడియం నాగయ్య, రాష్ట్ర నాయకులు కుమ్మరి ముఖేష్, ఒగ్గు సోమయ్య, సదానందం,కంబాలపల్లి రాములు,పెండ్యాల సుమన్,వసుకుల జయరాజు,ఎం పెల్లి ముతేష్,చింత ప్రవీణ్,గంట వెంకన్న,పూస శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీకి బైబై..సీఎస్కేకి వెళ్తున్నా: హింట్ ఇచ్చిన పంత్



టీమిండియా వికెట్ కీపర్ రిషభ్ పంత్ పెట్టిన పోస్ట్ నెట్టింట సంచలనంగా మారింది. సోఫాలో కూర్చొని ఫొటోకు ఫోజిచ్చిన పంత్.. ఐపీఎల్ వర్గాల్లో ప్రకంపనలు సృష్టించాడు.ఢిల్లీ క్యాపిటల్స్‌కు గుడ్‌బై పలకడం ఖాయమని, చెన్నై సూపర్ కింగ్స్‌లో పంత్ వెళ్తున్నాడని ప్రచారం జోరుగా సాగుతోంది. ఇంతకీ పంత్ పెట్టిన ఫోజుకు అర్థం ఏంటని ఆలోచిస్తున్నారా? సూపర్ స్టార్ రజనీకాంత్‌ను అనుకరిస్తూ సోఫాలో కూర్చొని పంత్ ఫొటోకు ఫోజిచ్చాడు. దానికి 'తలైవా' అని క్యాప్షన్ జోడించి సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. అయితే దీన్ని సాధారణంగా చూస్తే ఎలాంటి భావం ఉండదు. కానీ సీఎస్కే, ధోనీ పోస్టులను రెగ్యులర్‌గా ఫాలో అయ్యేవాళ్లకు లోతైన అర్థం తెలుస్తుంది. గతంలో ఇదే స్టిల్‌ను ఎంఎస్ ధోనీ పెట్టాడు. తలైవా స్టైల్‌లో కూర్చొని ఫొటో దిగాడు.ఇప్పుడు సేమ్ టూ సేమ్ పంత్ దించేశాడు. దీంతో సీఎస్కేలోకి వస్తున్నట్లు పంత్ పరోక్షంగా వెల్లడించాడని చర్చ జోరుగా సాగుతోంది. గత కొన్ని నెలలుగా.. చెన్నై సూపర్ కింగ్స్‌లోకి పంత్ వస్తున్నట్లు, ధోనీ స్థానాన్ని భర్తీ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఐపీఎల్ మెగా ఆక్షన్ రూల్స్‌పై క్లారిటీ వచ్చిన తర్వాత దీనిపై అధికారిక ప్రకటన విడుదల అవుతుందని జాతీయ మీడియాలోనూ వార్తలు వచ్చాయి.43 ఏళ్ల ధోనీ వచ్చే ఐపీఎల్ సీజన్‌లో ఆడటం అనుమానమే. అంతేగాక ధోనీకి భారీ మొత్తాన్ని వెచ్చించి రిటైన్డ్ చేసుకుంటే అది జట్టుపై ప్రభావం చూపుతుందని సీఎస్కే మేనేజ్మెంట్ ఆలోచిస్తోంది. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికి అయిదేళ్లు దాటిన ధోనీని అన్‌క్యాప్డ్ ప్లేయర్‌గా పరిగణించాలని ఐపీఎల్ మీటింగ్‌లో సీఎస్కే కోరింది.దీన్ని ఇతర ఫ్రాంచైజీలు వ్యతిరేకిస్తుండటం, రిటైన్డ్ ప్లేయర్ల పరిమితి నలుగురు నుంచి అయిదుగురే అని ప్రచారం జరగనుండటంతో ధోనీ ఐపీఎల్‌కు కూడా గుడ్‌బై పలకడం ఖాయమనిపిస్తోంది. ఈ తరుణంలో పంత్ పోస్ట్ సీఎస్కే అభిమానులను ఉత్సాహపరుస్తోంది. మరోవైపు ఇటీవల ఢిల్లీ క్యాపిటల్స్ తమ కోచ్ రికీ పాంటింగ్‌ను తప్పించిన సంగతి తెలిసిందే. కప్ కలను నెరవేర్చుకోవాలని కసిగా ఢిల్లీ ప్రణాళికలు రచిస్తోంది. ఈ నేపథ్యంలో కెప్టెన్సీ మార్పు చేయాలని ఫ్రాంచైజీ భావిస్తే పంత్ సీఎస్కే వెళ్లడం దాదాపు ఖాయమే.

## టాలెంట్‌కు వేదికగా సోషల్ మీడియా

**- ఇమాన్వీ ఎంపికపై హను రాఘవపూడి**



ప్రభాస్ కథానాయకుడిగా హను రాఘవపూడి దర్శకత్వంలో రూపొందుతున్న పీరియాడికల్ యాక్షన్ డ్రామా కోసం కథానాయికగా సోషల్‌మీడియా స్టార్ ఇమాన్వీ ఎస్మాయిల్‌ను చిత్రబృందం ఎంపిక చేసింది. ఈ సినిమాలో కథానాయికగా ఆమెను ఎంచుకోవడంపై దర్శకుడు హను రాఘవపూడి తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. సామాజిక మాధ్యమాల వల్ల కొత్త టాలెంట్‌ను వెతికి పట్టుకోవడం సులభమైందన్నారు. ప్రస్తుతం ఉన్న రోజుల్లో కొత్త టాలెంట్‌ను వెలికితీయడంలో సామాజిక మాధ్యమాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. తమ కథకు అనుగుణంగా నటీనటులను ఎంపిక చేసుకోవడంలో ఫిల్మ్‌మేకర్స్‌కు సోషల్‌మీడియా ఎంతో సాయం చేస్తుంది. ఇమాన్వీ అందం, ప్రతిభ కలిగిన అమ్మాయి. అందరిలాగానే నేనూ ఆమె డ్యాన్స్ వీడియోలు చూస్తుంటా. ఆమె మంచి భరతనాట్యం డ్యాన్సర్. కళ్లతోనే ఎన్నో హావభావాలను పలికిస్తుంటుంది. అందుకే ఆమెకు ఒక అవకాశం ఇవ్వాలనుకున్నా అని హను చెప్పారు. ఆడిషన్స్, స్క్రీన్ టెస్ట్ అనంతరమే ఆమెను ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఆమెను సెలెక్ట్ చేయడం తన ఒక్కడి నిర్ణయం కాదని.. చిత్రబృందం మొత్తం నిర్ణయమని ఆయన తెలిపారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై ఇది నిర్మితం కానుంది. ఇటీవల ఈ సినిమా పూజా కార్యక్రమం జరిగింది. విభిన్నమైన కథ, భారీ బడ్జెట్‌తో తెరకెక్కనున్న ఈ చిత్రానికి 'ఫౌజీ' అనే టైటిల్ ప్రచారంలో ఉంది. ఇమాన్వీ విషయానికి వస్తే.. ఇన్‌స్టాగ్రామ్ స్టార్‌గా ఆమె యువతకు సుపరిచితురాలు. హిందీతో పాటు, తెలుగు, తమిళ పాటలకూ ఆమె వేసే స్టెప్‌లు ఎంతగానో అలరిస్తాయి. దాదాపు 7 లక్షల మంది ఆమెను ఫాలో అవుతున్నారు. ఈ సినిమా ప్రకటించిన తర్వాత ఆ సంఖ్య మరింత పెరిగింది.

## పుష్ప-2 పై ర్యూమర్స్ కంటిన్యూ...

ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం పుష్ప-2 క్రియేటివ్ దర్శకుడు సుకుమార్ తెరకెక్కిస్తున్నారు. పుష్పరాజ్‌గా మొదటిపార్ట్‌తో అల్లు అర్జున్ తన నటనతో, సుకుమార్ తన టేకింగ్‌తో ఎంతటి సన్సేషన్ సృష్టించారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, యలమంచి రవిశంకర్‌లు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ దశలో వున్న ఈ చిత్రం నుంచి ఇప్పటి వరకు వచ్చిన రెండు సాంగ్స్ చార్ట్‌బస్టర్స్‌గా నిలిచాయి. అంతేకాదు ఈ సినిమా నుంచి వదిలిన ప్రతి ప్రమోషనల్ కంటెంట్‌కు కూడా అనూహ్య స్పందన వచ్చింది. మొదటగా ఈ చిత్రాన్ని ఆగస్టు 15న విడుదల చేద్దామనుకున్నారు. అయితే చిత్రీకరణ బ్యాలెన్స్, పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ పెండింగ్‌గా వుండటంతో డిసెంబర్ 6కు చిత్ర విడుదలను వాయిదా వేశారు. ఇక అప్పటి నుంచి ఈ చిత్రంపై పలు రూమర్స్ వస్తున్నాయి, అల్లు అర్జున్, సుకుమార్‌ల మధ్య గొడవలు, ఈ సినిమా మళ్లీ వాయిదా వేస్తారు. సమ్మర్‌కు రిలీజ్ చేశారు. ఇలా రకరకలా ఊహాగానలు ఈ చిత్రంపై వున్నాయి. అంతేకాదు మెగాస్టార్ ఫ్యామిలీకి, అల్లు ఫ్యామిలీకి మనస్పర్థలు వచ్చాయని అల్లు అర్జున్ తన ఫ్రెండ్ కోసం వైసీపీ అభ్యర్థిని సపోర్ట్ చేయడంతో బన్నీని మెగా క్యాంప్ దూరం పెట్టిందని ఇలా రకరకాల ప్రచారాలు వున్నాయి.అయితే ఇవన్నీ




అసత్య ప్రచారాలన్నీ పలు సార్లు మెగాస్టార్ కాంపౌండ్, అల్లు ఫ్యామిలీ వాళ్లు చెప్పినా.. రూమర్స్ ఆగడం లేదు.

## భారతీయ చిత్రపరిశ్రమపై చిన్నచూపు: రిషబ్ శెట్టి



బాలీవుడ్ చిత్రపరిశ్రమపై కాంతార హీరో సంచలన వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ చలన చిత్రోత్సవాల్లో భారతదేశాన్ని బాలీవుడ్ చిత్రాలు తక్కువ చేసి చూపిస్తున్నాయన్నారు. ఇటీవలే ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'భారతీయ సినిమాలు, ముఖ్యంగా బాలీవుడ్ చిత్రాలు భారతదేశాన్ని తక్కువ చేసి చూపిస్తున్నాయి. ఈ కళాత్మక చిత్రాలను గ్లోబల్ ఈవెంట్‌లకు ఆహ్వానిస్తారు. రెడ్ కార్పెట్‌తో స్వాగతం పలుకుతారు. నా దేశం, నా రాష్ట్రం, నా భాష.. వీటన్నింటి గురించి సానుకూలంగా ఎందుకు చూపించకూడదు..? దేశం గర్వపడేలా సినిమాలు తీయాలని ప్రయత్నిస్తున్నాను. నా సినిమాల ద్వారా భారతదేశాన్ని పాజిటివ్ నోట్‌లో చూపించాలనుకుంటున్నా' అని చెప్పుకొచ్చారు. రిషబ్ శెట్టి చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. దీనిపై నెటిజన్లు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. టాలెంటెడ్ యాక్టర్ కమ్ డైరెక్టర్ రిషభ్ శెట్టి తెరకెక్కించిన 'కాంతార' చిత్రం బాక్సాఫీస్ వద్ద ఎంతటి ప్రభంజనం సృష్టించిందో ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. 70వ జాతీయ చలనచిత్ర పురస్కారాల్లోనూ ఈ చిత్రం సత్తా చాటింది. ఈ సినిమాలో నటనకు గానూ రిషబ్ షెట్టి ఉత్తమ నటుడిగా జాతీయ అవార్డు గెలుచుకోవడమే కాకుండా.. ఉత్తమ ప్రేక్షక ఆదరణ అందించిన చిత్రంగా కాంతార నిలిచింది. దీంతో రిషబ్ శెట్టిపై ప్రశంసల వర్షం కురుస్తోంది.

## సరిపోదా శనివారం...మీ అందరితో కలసి చూస్తా

**- హీరో నాని సంచలన ప్రకటన**




నాని హీరోగా నటించిన సరికొత్త చిత్రం 'సరిపోదా శనివారం' వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో తెరకెక్కింది. ప్రియాంక అరుళ్ మోహన్ కథానాయిక. ఎస్.జె. సూర్య కీలక పాత్రలో నటిస్తున్నారు. ఆగస్టు 29న విడుదల కానుంది. ఈనేపథ్యంలోనే చిత్రబృందం తాజాగా హైదరాబాద్‌లో ప్రెస్‌మీట్ నిర్వహించింది. ఇందులో పాల్గొన్న నాని సినిమా గురించి పలు ఆసక్తికర విశేషాలు పంచుకున్నారు. అభిమానులను ఉద్దేశించి నాని మాట్లాడుతూ.. 'మన మధ్య ఒక నమ్మకం, బంధం ఉంది. మన అనుబంధాన్ని మరింత బలోపేతం చేసే సినిమా ఇది. ఇప్పుడే చెబుతున్నా సినిమా హాళ్లు.. సినిమా హాళ్లలా ఉండవు. కాన్సర్ట్స్‌లా మారనున్నాయి. జేక్స్ బిజోయ్ మ్యూజిక్ అదరగొట్టేస్తున్నారు. ఈ చిత్రాన్ని మీ అందరికీ చూపించేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నా. సుదర్శన్ 35 ఎంఎంలో మీ అందరితో కలిసి సినిమా చూస్తా. నాతో సినిమా చూడ్డానికి వచ్చే ప్రతి అభిమాని చేతికి ఇలాంటి వస్త్రాన్ని కట్టుకుని రావాలి. కలుద్దాం. కలిసి సెలబ్రేట్ చేసుకుందాం. 24న ప్రీ రిలీజ్ జరగనుంది. ఆరోజు చాలా విశేషాలు చెబుతాం అని అన్నారు. అనంతరం దిల్‌రాజు మాట్లాడుతూ.. ఎస్.జె.సూర్య గురించి ముఖ్యంగా చెప్పాలి. 'గేమ్ ఛేంజర్' షూట్‌లో ఆయన ఎక్కువగా 'సరిపోదా శనివారం' గురించే మాట్లాడుతున్నారు. ఈ సినిమా విశేషాలను చెబుతున్నారు. దీనికి సంబంధించిన విషయాలను నాకు తరచూ షేర్ చేసినందుకు ఆయనకు థాంక్స్ చెప్పాలి. ట్రైలర్ రిలీజ్ అయిన వెంటనే నాని, నిర్మాత దానయ్య, దర్శకుడు వివేక్‌కు కాల్ చేశా. 'ఎంసీఏ', 'దసరా' చిత్రాలను ఇది తప్పకుండా బీట్ చేస్తుందని నేను నమ్ముతున్నా అని తెలిపారు. గతంలో నేనొకసారి దిల్‌రాజును కలిశా. ఎలాంటి దర్శకులతో వర్క్ చేయాలనుకుంటున్నావు? అని ఆయన నన్ను అడిగారు. దానికి నేను వేణు మంచి దర్శకుడని.. చక్కగా సినిమాలు తెరకెక్కిస్తున్నాడని.. అలాంటివారితో వర్క్ చేయాలని ఉందని చెప్పా. అది మేము సరదాగా మాట్లాడుకున్నాం. కొన్ని రోజులకు అది బయటకు వచ్చింది. మా కాంబోలో తప్పకుండా సినిమా ఉంటుంది. అది ఎప్పుడు అనేది చెప్పలేనని నాని తెలిపారు.

## కోలీవుడ్‌లోనూ క్యాస్టింగ్ కౌచింగ్

**- మీడియా సమక్షంలో సనమ్ శెట్టి ఆవేదన**

క్యాస్టింగ్ కౌచ్ అంశం వెలుగులోకి వచ్చి బాగా చర్చనీయాంశం అవుతుంది. తాజాగా ఇప్పుడు తమిళ నటి, బిగ్ బాస్ బ్యూటీ సనమ్ శెట్టి కోలీవుడ్‌లోనూ క్యాస్టింగ్ కౌచ్ ఉందంటూ తీవ్ర ఆరోపణలు చేసింది. దర్శక నిర్మాతల నుంచి సమస్యలు ఎదురవుతున్నాయని ప్రెస్‌మీట్ పెట్టి మరీ వాపోయింది. టెక్నికల్‌గా సమాజం ఎంత మారినా, మహిళలు ఎన్ని ఉన్నత చదువులు చదివినా అన్ని రంగాల్లోనూ మహిళలకు వేధింపులు తప్పట్లేవన్నారు. ఇటీవలే మలయాళ పరిశ్రమలో క్యాస్టింగ్ కౌచ్‌పై జస్టిస్ హేమ కమిటీ ఇచ్చిన నివేదిక గురించి తెలిసి నేను షాకయ్యానని.. అక్కడ ఉన్న అదేవిధమైన పరిస్థితులు తమిళ చిత్ర పరిశ్రమలోనూ ఉన్నాయని పేర్కొంది. ఇక్కడ జరుగుతున్న అకృత్యాలను బయటపెట్టడానికి ఎవరూ ముందుకురారని.. నేనూ ఇలాంటి చేదు సంఘటనలు ఎదుర్కొన్నా అన్నారు.ఇలాంటి సందర్భాలు ఎదురైనప్పుడు.. ఎందుకు మాట్లాడారని చాలామంది అడుగుతున్నారన్నారు. దీంతో అప్పటి పరిస్థితుల రీత్యా కొన్నిసార్లు బయటకువచ్చి మాట్లాడలేక పోతున్నామని సనమ్ తెలిపింది. అయితే.. కొద్ది రోజుల క్రితం కోల్‌కతాలో జూనియర్ డాక్టర్‌పై జరిగిన అత్యాచారం, హత్య ఉదంతం అనంతరం సనమ్ షెట్టి తన సోషల్ మీడియా వేదికగా వరలక్ష్మి వత్రం సందర్భంగా ఓ వివాదాస్పద వీడియోను షేర్ చేసింది. మహాలక్ష్మి దేవి పూజను అందరూ జరుపుకుంటున్నామని.. కానీ మన మధ్య నడిచే దేవతలు అత్యాచారానికి, హత్యలకు గురవుతారని, ప్రాణాలు కాపాడే దేవదూత లాంటి ఓ డాక్టర్‌ను అనాగరికంగా హత్య చేస్తే.. కోల్‌కతాలో రీ÷-లకెయిమ్ ది నైట్ అనే ఉద్యమాన్ని ప్రారంభించారు. నేను దానిని చెన్నైలో క్లెయిమ్ ది నైట్‌గా ప్రారంభించాలనుకుంటున్నా అన్నారు. ఈ నిరసనలో నాతో కలిసి బాధితురాలికి న్యాయం చేయడంలో సాయం చేయాలని కోరుతున్నానని శెట్టి ఈ సందర్భంగా తెలిపారు. అంతేకాక ఓ ఆడపిల్ల అనుమతి లేకుండా తాకడానికి ఎవరికీ అధికారం లేదన్నారు. తాను ఓ నటిని, ఎంటర్‌టైన్ చేయడమే నా వృత్తి అలాగని ఆఫర్ల కోసం శరీరాన్ని అమ్ముకోనంటూ సనమ్ శెట్టి సంచలన వాఖ్యలు చేసింది.దీంతో సనమ్ వాఖ్యలపై ఇప్పుడు సోషల్ మీడియాలో నెగిటివ్ కామెంట్స్ పెడుతూ ట్రోల్ చేస్తున్నారు. ఆమె దృష్టిలో అవకాశాలు లభించిన హీరోయిన్స్ అంతా శరీరాలను సమర్పించుకున్నారా అంటూ వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఇదిలాఉండగా 2012లో తమిళంలో వచ్చిన అంబులి అనే సినిమాతో కథానాయికగా అరంగేట్రం చేసిన ఈ మిస్ సౌత్ ఇండియా సనమ్ శెట్టి ఆ తర్వాత తమిళంలో పాతిక సినిమాల వరకు చేసింది. తెలుగులో మహేశ్ బాబు శ్రీమంతుడులో ఓ చిన్న క్యారెక్టర్‌తో పాటు సంపూర్ణేశ్ బాబు సింగం 123, బిగ్‌మాస్ మానస్ హీరోగా వచ్చిన ప్రేమికుడు సినిమాల్లో హీరోయిన్‌గా కూడా చేసింది.



## పోర్ట్ సిటీలో రజినీకాంత్ కూలీ షూట్..

తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. తలైవా టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి కూలీ . కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ దర్శకత్వం వహిస్తున్నాడు. తలైవా 171 గా వస్తోన్న కూలీ టైటిల్ టీజర్ ఇప్పటికే నెట్టింట హల్ చల్ చేస్తోంది. బంగారంతో డిజైన్ చేసిన ఆయుధాలు, వాచ్ ఛైన్లతో సూపర్ స్టార్ చేస్తున్న స్టైలిష్ ఫైట్ సన్నివేశాలు సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి.తాజా టాక్ ప్రకారం కూలీ మూడో షెడ్యూల్ ఏపీలో షురూ కానుంది. వైజాగ్‌లో మంగళవారం షురూ అయినట్టు ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. బీచ్ సిటీలో సుమారు 40 రోజులపాటు చిత్రీకరణ కొనసాగించనున్నారట. రజినీకాంత్, శృతిహాసన్‌తోపాటు పలువురు నటీనటులు ఈ షెడ్యూల్‌లో పాల్గొంటున్నట్టు ఇన్‌సైడ్ టాక్. గోల్డ్ అక్రమ రవాణా నేపథ్యంలో సాగే ఈ సినిమా షూట్ కోసం వైజాగ్ తీర ప్రాంతం, ఐకానిక్ ఫిషింగ్ హార్బర్ సరైన లొకేషన్ అని ఈ వార్త చదివన సినీ జనాలు అభిప్రాయపడుతున్నారు.గోల్డ్ అక్రమ రవాణా నేపథ్యంలో సినిమా సాగనున్నట్టు టీజర్‌తో క్లారిటీ ఇచ్చేశాడు లోకేశ్ కనగరాజ్. జల్లికట్టు, విక్రమ్, సర్కార్ చిత్రాలకు పనిచేసిన పాపులర్ సినిమాటోగ్రాఫర్ ఈ చిత్రానికి పనిచేస్తున్నాడు. ఈ చిత్రంలో పాపులర్ నటుడు సత్యరాజ్ రజినీకాంత్ స్నేహితుడిగా కనిపించబోతున్నాడు. ఈ చిత్రంలో రజినీకాంత్ స్మగ్లర్‌గా కనిపించబోతుండగా.. లోకేశ్ కనగరాజ్ ముందుగా చెప్పినట్టుగానే తలైవా విలనిజాన్ని ఎలివేట్ చేయబోతున్నాడని టీజర్ ద్వారా అర్థమవుతోంది.